నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం డిసెంబర్ 19, 2024 www.navatelangana.com

పట్టణంలో మెరుగైన విద్యుత్ సరఫరా

పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నవతెలంగాణ -నర్సంపేట



పట్టణంలో మెరుగైన విద్యుత్‌కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలో మెరుగైన విద్యుత్‌కు చర్యలు చేపడుతున్నామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. పట్టణంలోని ద్వారకపేట రోడ్డు లోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంతాన్ని ఏఈ విజయభాస్కర్‌తో కలిసి సందర్శించి విద్యుత్ సరఫరా తీరుపై పరిశీలించారు. పట్టణంలోని 24వార్డుల్లో ఇప్పటికే విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు చేపడుతూ మెరుగైన విద్యుత్‌ను ప్రజలకు అందిస్తున్నామని రామానంద్ తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు, విద్యుత్ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దౌర్జన్యంగా కూల్చిన కార్మిక భవనాన్ని పునర్నిర్మించాలి

ఆజంజాహి మిల్లు భూములను పరిరక్షించాలి
వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వం దౌర్జన్యంగా కూల్చిన కార్మిక భవనాన్ని వెంటనే పునర్నిర్మించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ బుధవారం శివనగర్ ఎసీరెడ్డి నగర్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నలిగంటి రత్నమాల అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో ములాఖత్ అయి కార్మికుల రక్తంతో నిర్మించబడిన ఆజంజాహి కార్మిక భవనాన్ని బుల్డోజర్లు పెట్టి దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండించారు. 250 ఎకరాలు ఉన్న ఆజాంజాహిమిల్లు భూములను ప్లాట్ల రూపంలో అమ్ముకొని ప్రస్తుతం 96 ఎకరాలకు కుదించారని, ప్రస్తుతం ఉన్న భూమిని మొత్తం పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం అర్ధరాత్రి



ప్రముఖ వస్త్ర వ్యాపారి ఓం నమశ్శివాయ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లు కుమ్మక్కై, భూమి పూజ నిర్వహించి బుల్డోజర్లు పెట్టి కార్మిక భవనాన్ని కూల్చడం చట్టారీత్యా నేరమన్నారు. కార్మిక భవనాన్ని అక్రమంగా కూల్చిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ బిల్డింగ్ కూల్చివేతకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్యలు స్పందించి కూల్చివేత పర్మిషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలలోని కూల్చిన కార్మిక భవనాన్ని పునర్నిర్మించాలని, రిటైర్మెంట్ అయిన 318 మంది కార్మికులకు కేటాయించిన స్థలాలను వెంటనే ఇవ్వాలని అసెంబ్లీలో చర్చించి తీర్మానించాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక భవనం కూల్చివేతలను వెంటనే ఆపాలని లేనిఎడల వామపక్ష పార్టీల, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ ఎంసీపీఐ, న్యూ డెమోక్రసీ, సీఐటీయూ, లిబరేషన్ పార్టీ ప్రతినిధులు నర్ర ప్రతాప్, బండి కోటేశ్వర్, ఎనుముల శ్రీనివాస్, అక్కినపల్లి యాదగిరి, వివిధ పార్టీల సంఘాల నాయకులు రమక్క, కుమారస్వామి, సింగారపు బాబు, కొంపల్లి ప్రవీణ్, ఆరూరి కుమార్, ఎండి బషీర్, వలదాసు దుర్గయ్య, ఉదయ్‌కుమార్, వెంకన్న, సాంబమూర్తి, భవాని, ప్రశాంత్, రాధక్క నీలక్క, జరీనా, లక్ష్మయ్య, అనిత, బాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి
ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన..

నవతెలంగాణ-ఖానాపురం

ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జాప్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఈసందర్భంగా వారు బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు. మండలంలో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా స్వేచ్ఛగా తమ ధాన్యాన్ని విక్రయించుకునేందుకు పలు సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సన్నధాన్యాలలో కొన్ని రకాల ధాన్యాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తలేదని రైతుల నుండి విన్నపాలు అందాయని తెలిపారు. వాటిని సైతం టెక్నికల్



అధికారులతో సమీక్షించి, మిల్లర్లు ప్రతి సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చూస్తామన్నారు. జిల్లా మొత్తంలో 82 వేల 844 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం సుమారు రూ.192 కోట్ల విలువ ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. కాగా రైతుల ఖాతాలలో రూ.139 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. పెండింగ్ లో ఉన్న అమౌంట్ సైతం త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. కొందరు రైతులకు సరైన పట్టా పాస్ బుక్‌లు లేకపోవడంతో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సన్నధాన్యానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం అందిస్తున్న క్వింటాకు రూ.500 సుమారుగా ఐదున్నర కోట్లు రైతులకు అందించినట్లు తెలిపారు. ఇంకా సుమారు రూ.60 కోట్ల బోనస్ రూపాయలు రైతులకు అందించాల్సి ఉందని త్వరలో వాటిని సైతం విడుదల చేసి రైతులకు అందిస్తామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజతో మాట్లాడి, లబ్ధిదారుల వివరాలు యాప్ నందు పొందుపరచడంలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయానికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి కావాలని తెలిపారు. అనంతరం కొత్తూరు గ్రామంలో నెలకొన్న దుర్గ మల్లేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. వారి వెంట ఎంపీడీవో ఈగల భారతి, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీవో సునీల్ రాజ్, ఆఫీస్ సబార్డినేట్ షేక్ షఫీలతోపాటు పలువురు వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం అవసరం..

ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం అవసరమని ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. రుణ లక్ష్యాలు బ్యాంకర్లు పూర్తి చేయాలని కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లాస్థాయి డీసీసీ సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలకు గాను రూ.1802.08 కోట్లు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.1231 కోట్లు అందించారని వివరించారు. వ్యవసాయరంగంలో ఈఆర్థిక సంవత్సరానికి గాను రూ.3785.18 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా సెప్టెంబర్ వరకు రూ.2136 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. 997.63 కోట్ల గాను రూ. 765 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 48 91.15 కోట్లకు గాను రూ. 3008 కోట్లు అందించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.628 కోట్లకు గాను రూ.492 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2024 వరకు 9536 మంది లబ్దిదారులకు రూ.100 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. పీఎం ఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ, స్టాండ్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఫండ్, విద్య, విద్య రుణాల లక్ష్యాలను



సాధించాలన్నారు. ఈకార్య క్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హవేలి రాజు, యూనియన్ బ్యాంకు డీఆర్‌హెచ్ మహేష్, ఆర్‌బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, డీఆర్డీవో కౌసల్యాదేవి, వ్యవసాయాధికారి, పశు సంవర్ధక శాఖ బాలకృష్ణ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఅవుట్ కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ పరిధిలో లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిపై కమిటీ సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేశారు. ఈసమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి రత్న కుమారి, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్. జోనా, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి

మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి

నవతెలంగాణ - పర్వతగిరి

ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలలో బుధవారం ప్రాథమిక స్థాయి, యూపీ లెవెల్ తెలుగు భాష స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన ఎంఈవో జి.లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు. పాఠశాల సముదాయ సమావేశాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ఈసమావేశాలకు అధ్యక్షులుగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, అసిస్టెంట్ సెక్రటరీ ఎ.వెంకటరమణారెడ్డి, ఆర్‌పీలుగా డాక్టర్ ఎం.భాస్కర్, ప్రసాద్, కాంప్లెక్స్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ షమీమ్ అక్తర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-వరంగల్



ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు జిల్లా కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్‌కు కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వరంగల్, హనుమకొండ జిల్లాల అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వెంకట్ రెడ్డి మొక్కలను అందించి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ప్రజలు, వివిధ వర్గాల నుండి వినతులు, అభిప్రాయాలను జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ


నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని కస్తూ రిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదు వుతున్న విద్యార్థులకు ఎబీ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ సహకారంతో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల దృష్టికి తీసు కెళ్లగా విద్యార్థులకు రోజురోజు పెరుగుతున్న చలి తీవ్రతనుండి పిల్లలను కాపాడుటకు వెంటనే స్పందించి విద్యార్థులకు దుప్పట్లను వరంగల్ జిల్లా జీసీడీవో ఫ్లోరెన్స్ ద్వారా బుధవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అడ్డరాజు, ప్రశాంత్, వినయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రస్తుత పరిస్థితులలో ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకొని అండగా ఉండాలని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండీ. సలీం కోరారు. బుధవారం 20వ డివిజన్ కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన ముదిగొండ వీరస్వామి (62) అనే ఆటో డ్రైవర్ అనారోగ్యంతో మృతి చెందగా యూనియన్ నాయకులు వీరస్వామి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయంగా రూ.10వేలు అందించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు వేణు, శ్యాంసుందర్, మధు, జావిద్, సాంబయ్య, పాషా, నరసింగరావు, సుమన్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి: ఏసీపీ

నర్సంపేట పోలీస్‌స్టేషన్ తనిఖీ..



నవతెలంగాణ -నర్సంపేట

విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం ఏసీపీ వార్షిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కిట్ ఆర్టికల్‌లను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను, కోర్టుకు సంబంధించిన రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. ఈక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణలో పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో నర్సంపేట సీఐ రమణమూర్తి, ఎస్సైలు రవికుమార్, అరుణ్‌కుమార్‌లు ఉన్నారు.

వైద్య సేవలతో పాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో



నవతెలంగాణ- నెక్కొండ

ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతను సైతం పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు అన్నారు. నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాష్‌తో కలిసి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. రికార్డులు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య పథకాలను ప్రజలకు అందేలా బాధ్యతగా గుర్తించాలన్నారు. ఆయన వెంట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రాహెల తన్వీర్, సుమన్, మౌనిక ,రాహుల్, అనిల్ కుమార్ తదితరులున్నారు.

బీసీ సంఘం జిల్లా కార్యదర్శిగా కర్రు రాజేందర్ నియామకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన కర్రు రాజేందర్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించే విధంగా వారిని చైతన్య పరుస్తూ ముందుకెళ్లాలని రాజేందర్‌కు సూచించారు. హక్కుల సాధన కోసం బీసీలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కాగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన కర్రు రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఉపయోగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజేందర్‌కు ఘన సన్మానం

బీసీ బహుజన సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియమితులైన కర్రు రాజేందర్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మాజీ జడ్పీటీసీ తూర్పాటి సారయ్య, సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్, ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి, తదితరులు కర్రు రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.

బూత్ కమిటీల తోనే పార్టీ బలోపేతం

నవతెలంగాణ-పర్వతగిరి



బూత్ కమిటీల ఏర్పాటు తోనే పార్టీ బలోపేతమవుతుందని బిజెపి జిల్లా నాయకులు పట్టాపురం ఏకాంతం అన్నారు. మండలంలోని ఏనుగల్లులో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో 241, 242 బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్‌ఛార్జ్‌లు సాయన్న, తొర్రి లక్ష్మణ్ యాదవ్, వక్కల రాజు, భిక్షపతి, వినోద్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - రాయపర్తి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముద్రపోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా షాపురం సాయిలు, ఉపాధ్యక్షులుగా కాగిత వెంకన్న, కనుకుంట్ల యాకయ్య, యూత్ మండల అధ్యక్షుడిగా నరసింహుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బాద సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముదిరాజుల హక్కులకై పోరాడుతానన్నారు. ముదిరాజ్‌లు రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రభుత్వాల నుండి ఎలాంటి ఫలాలు సరైన రీతిలో అందడం లేదని తెలిపారు. ముదిరాజులు రాజ్యాధికారం దిశగా పనిచేయాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఐ రాష్ట్ర చీఫ్ ప్రమోటర్ రాజ్ కుమార్, చోప్పరి సోమయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానంద ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షులు అమర్, జిల్లా డైరెక్టర్ చెవ్వ కాశినాథం, ముద్రబోయిన సుధాకర్, సోడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఉద్యమ బంధు బిల్లును ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు బిల్లును ప్రవేశపెట్టాలని ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ ద్వారా బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం చేసి పోలీస్ కేసులకు గురైన తెలంగాణ ఉద్యమకారులందరికీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలలో భాగంగా పొందుపరిచిన తెలంగాణ ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నెలకు రూ.25 వేల పెన్షన్స్ సౌకర్యంతో పాటు ఉచిత బస్సు, రైలు సౌకర్యం కల్పించుటకు శాసనసభ సమావేశాలలో ఉద్యమ బంధు బిల్లు ప్రవేశపెట్టి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు గుబరాజు, మండల శాఖ అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్, కొత్తగట్టు ప్రభాకర్, బత్తిరి మల్లయ్య, పరికి నవీన్, కోదల రవి, బుట్ల నరేష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు వివేకాన్ని పెంచుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థులు విద్యతోపాటు వివేకాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ సూచించారు. వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు బొల్లం కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం ఉర్సుగుట్ట వద్దగల నాని గార్డెన్‌లో పదవ తరగతి విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా ఎదుగుతూ మంచి పౌరులుగా రూపుదిద్దుకోవాలన్నారు. అనంతరం వరంగల్, ఖిలా వరంగల్ మండల విద్యాశాఖ అధికారులు గంప అశోక్, బత్తుల ప్రసాద్‌లు మాట్లాడుతూ రతన్ టాటా లాంటి వారు మన భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణమని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధిస్తారన్నారు. ఈకార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర నాయకులు రమేష్‌రావు, భూపాల్‌రావు వడుప్స జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, కోశాధికారి రాంమూర్తి, సలహాదారులు చంద్రారెడ్డి, రవి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సతీష్, వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి జన్ను విలియం, కోశాధికారి సుధీర్, సలహాదారు సుధాకర్, విద్యాసాగర్ ప్రతినిధులు రాజు, నసీరుద్దీన్, ఉస్మాన్అలీ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ - రాయపర్తి

గత కొన్ని సంవత్సరాలుగా తననే నమ్ముకుని ఉంటున్న కార్యకర్తలకు అండగా ఉంటానని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు హలవత్ రమేష్ అనారోగ్యానికి గురికాగా అతన్ని పరామర్శించారు. తదుపరి బీఆర్ఎస్ ఎస్టీ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోతు వసుంధర్ తండ్రి మాలోతు చంద్య నాయక్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుగులోత్ భీమా కూతురు, హలవత్ కౌల్యా ఇటీవల మరణించగా వారి కుటుంబలను పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని హితవుపలికారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు జాజు నాయక్, కో-ఆప్షన్ మాజీ మెంబర్ అశ్రఫ్ పాషా, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, భాషబోయిన సుధాకర్ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | డిసెంబర్ 19, 2024 | www.navatelangana.com

మెట్టిపెల్లి ఉపేందర్ మృతి తీరనిలోటు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



దీన్ దయాళ్ నగర్‌కు చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరుడు మెట్టి పెల్లి ఉపేందర్ మృతి తీరనిలోటు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పార్టీ సానుభూతిపరుడిగా కాలనీల ఏర్పాటుకు కృషిచేసిన ఉపేందర్ అనారోగ్యంతో మృతిచెందగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ప్రతినిధులు బుధవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2004 నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రేటర్ వరంగల్ ప్రాంతంలో సీపీఐ(ఎం) పోరుబాట పాదయాత్ర, మురికివాడల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి పేరుతో జరిగిన పోరాటంలో పార్టీకి పరిచయమై పార్టీ సభ్యు నిగా పనిచేశారన్నారు. ఉపేందర్ మృతి విచారకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి, మంద సంపత్, ధారావత్ భానునాయక్, ఆలకుంట యాకయ్య, చెరుపెల్లి కుమారస్వామి, దూడపాక రాజేందర్, బొల్లారం సంపత్, కంచర్ల కుమారస్వామి, ఎస్‌కె.లతీఫ్, సప్పిడి మనోహర్, బాబులు నివాళులు అర్పించారు.

బడిబయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

బడిబయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే చేయాలని, ఒక్క విద్యార్థి కూడా బడిబయట ఉండకూడదని, విద్యార్థులను బడికి పంపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. 6-14 ఏళ్ల విద్యార్థులందరూ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని, పాఠశాలలో నమోదయి బడికి రాకుండా ఉండే విద్యార్థులను కూడా గుర్తించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా విద్యాశాఖ, కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ, పోలీసు శాఖలతో జరిపిన ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా విద్యార్థులుగా గుర్తించాలన్నారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని తెలిపారు. సర్వే జరుగు విధానాలను, సర్వే జరుగుటకు అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పనిఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఈవో డి.వాసంతి, గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పోలీసు కమిషనరేట్ నుండి పి. వెంకన్న, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మండల పరిధిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను అధికారులు పరిరక్షించి ప్రజలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య డిమాండ్ చేశారు. కాజీపేట మండల కమిటీ సమావేశం బుధవారం పార్టీ కాజీపేట కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ మండలంలో కబ్జాకుగురవుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి ఆ భూములకు కంచె ఏర్పాటు చేసి ఆ భూములను రక్షించి మండలంలోని నిలువ నీడలేని అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. జీవోనెం.58,59 ప్రకారం ప్రభుత్వ భూములు ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలకు పట్టాలు ఇవ్వాలని, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదప్రజలకి పంపిణీ చేయాలని, 31వ డివిజన్ న్యూశాయంపేటలో డబుల్ బెడ్‌రూంల నిర్మాణంలో భూములు కోల్పోయిన 42 మంది న్యూశాయంపేట దళితులకు వెంటనే ఇండ్లు కేటాయించాలన్నారు. మండలంలోని ప్రజాస మస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమవు తున్నారని, ఎన్నికల హామీలను అమలుచేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండలకమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, కట్టోజు మదన్‌చారి, కలకోటి విమల పాల్గొన్నారు.

ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యో గులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టు కోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి. షఫీ, డి.శ్రీధర్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నాం మా ఉద్యోగాలు క్రమబద్ధీకరించే వరకు పోరాడుతామన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 20 23లో రాష్ట్ర వ్యాప్త దీక్షలో బాగంగా జిల్లా సమగ్రశిక్షా ఉద్యోగులు హన్మకొండ ఏకశిల పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నాటి టీపీసీసీ అధక్షుడి హోదాలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వందరో జుల్లో సమస్యలను పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 13 నెలలు కావస్తున్నా సమస్యల పరిష్కారంలో అతిగతీలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు మొగిలిచర్ల శ్రీనివాస్, చేరాలా అర్చన, కేశబోయిన క్రాంతికుమార్, బుర్ర రఘు, హనుమకొండ మహిళా అధ్యక్షురాలు అంబాటి ఉమారాణి పాల్గొన్నారు.

నేటి 'ఛలో హైదరాబాద్'కు గొర్రెలు, మేకల పెంపకందారులు తరలిరావాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ నయీంనగర్



గొల్లకురుమలకు నగదు బదిలీ ద్వారా రెండోవిడత గొర్రెల పంపిణీ చేస్తామని హామినిచ్చి మోసం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 19న (నేడు) నిర్వహిస్తున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి పెంపకందారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి ఇందిరాపార్క్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల, కురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీఇచ్చింది కానీ, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగు జాడల్లో నడువాలని చూస్తుందని అన్నారు.

అసెంబ్లీలో గొర్ల పంపిణీకి బదులు రెండు లక్షల నగదు బదిలీ పై పెంపకందారులకు స్పష్టమైన హామీ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో ఉన్న దక్కనిజాతి గొర్రెల పరిశోధన కేంద్రం భూములు ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారన్నారు. నేటికీ ప్రభుత్వానికి గొల్లకురుమల సంక్షేమం పట్ల ఒక స్పష్టమైన విధానం లేదు, ఇప్పటికీ పశుసంవర్ధకశాఖకు ప్రత్యేక మంత్రిలేరు, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరని కలిసే అవకాశం ఇవ్వటం లేదు,శాఖకు శాశ్వత డైరెక్టరు నియమించలేదు, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని అయోమయ స్థితిలో గొర్ల కాపరులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని కురుమ యాదవులు గొర్రెల పెంపకందారులు అధిక సంఖ్యలో గొల్ల కురుమల సత్తా చాటి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని పెంచికలపేటలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు రావుల మధుసూదన్, కందగట్ల దామోదర్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం ఉదయం పరామర్శించి మృతుల చిత్ర పటాలను పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకూరులో మృతిచెందిన కరివేద రాంరెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార్ స్వామి, మాజీ సర్పంచ్లు కమల రాజేశ్వరరావు రంపిస మనోహర్, కోరే రమేష్, అర్షం మధుకర్ ,మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, చింతల రవిపాల్, లడే రాజకుమార్, మార్కండేయ, వరదరాజు, సతీష్, వీరన్న, విష్ణు, భాస్కర్, అశోక్, కుమారస్వామి, రాము పాల్గొన్నారు.

మాందారిపేట వడ్డెరల ఆధ్వర్యంలో...

మండలంలోని మాందారిపేటకు చెందిన వడ్డెర కులస్తులు ఎస్సై పరమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దారంగుల చంద్రప్రకాష్, తిరుపతి, పాణి, వల్లపు దిలీప్, సంపత్, ఓర్సు రాంబాబు పాల్గొన్నారు.

వెలిగిన హైమస్ లైట్లు

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామంలోని గాంధీచౌక్ ఏరియాలో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ హైమాస్ లైట్లు ఎట్టకేలకు బుధవారం వెలుగులు చిమ్మాయి. 'అంధకారంలో గాంధీచౌక్' అనే కథనాన్ని 'నవతెలంగాణ'లో ప్రచురించగా ఈ కథనంపై స్పందించిన పంచాయితీ అధికారులు గ్రామ హెల్పర్ అక్కినపల్లి యాకయ్యతో బుధవారం మరమ్మతు పనులు చేయించారు. ఎట్టకేలకు హైమస్ లైట్లవెలుగులు రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అదేకూడలిలో ఉన్న మరొక సెంట్రల్ లైటింగ్ కు హైమాస్ లైట్లు అమర్చి వెలుగులు నింపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన తహసిల్దార్



నవతెలంగాణ-దామెర

దామెర క్రాస్‌రోడ్డులోని గిరిజ న ఆశ్రమ గురుకుల పాఠశాల ను తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ సౌకర్యాలు మెరుగు పర చాలని, రాత్రివేళలో ఉపాధ్యా యులు నిద్రించాలని సూచించారు. వీరి వెంట ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సదర్‌లాల్, వార్డెన్ శ్రీమతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనంకొండ, బుధవారం డబ్బాలు ఏరియా లో గల ఏకాశిల స్కూల్ నందు బాల్య వివాహ నిర్మూలన పైన అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి షేర్ ఎన్జీవో కో-ఆర్డినేటర్ టీ శిరీష మాట్లాడుతూ మైనర్లకు వివాహం చేసినట్లయితే రూ.1లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష విధించబడుతుందన్నారు. సీఐ వెంకన్న మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, మత్తుకు బానిసకావద్దని, ట్రాఫికింగ్‌కి గురి కావద్దన్నారు. అలాగే చైల్డ్‌లైన్-1098 కో-ఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ హక్కులు అనేవి పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఉంటాయని ఆ హక్కులకు భంగం కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని ఇది 24/7 పని చేస్తుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని స్టూడెంట్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీవో ప్రతినిధులు శిరీష, రాజేష్, జగన్, గాయత్రీ వెంకన్న,రామారావు, శ్రీనివాస్, చైల్డ్ లైన్ ఆర్డినేటర్ భాస్కర్,భరోసా కౌన్సిలర్ సుమలత, రజిత పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

కేంద్రహోం మంత్రి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-శాయంపేట



పార్లమెంటులో కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను నిండు సభలో అవమానించడం దుర్మార్గమని, తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకొని అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు మారపల్లి విజయ్ కుమార్, సుధాకర్, బొల్లెపల్లి ప్రసాద్, గౌతమ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-కమలాపూర్

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. బుధవారం మండలంలోని శంభునిపల్లిలో శివ కేశవ ఫౌండేషన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్, శరత్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిబిరాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలికాలం దష్ట్యా ఉష్ణోగ్రతలు విపరీతంగా తగ్గుతున్న నేపథ్యంలో వద్దులు, చిన్నపిల్లలు అతి జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యరీత్యా చిన్న ఇబ్బంది ఉన్నప్పటికిని వెంటనే వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్.రవి, పంచాయతీ కార్యదర్శి సాహితీ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-కమలాపూర్



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. బుధవారం మండలంలోని శంభునిపల్లి పాఠశాలలో విద్యార్థులతో సహపం క్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. ఆహారం పరిశుభ్రంగా, రుచిగా ఉండడంతో సిబ్బందిని ప్రశంసించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనము రుచికరంగా ఉండాలని ప్రభుత్వ హాస్టల్లో అందించే ఆహార పదార్థాలు అన్నీ కూడా మెనూ ప్రకారం విధిగా పరిశుభ్రంగా, రుచిగా ఉండే విధంగా తయారు చేయించి పెట్టాలని, ఉపాధ్యాయులు కూడా నిరంతరం విద్యార్థులకు అందించుతున్న భోజనం నాణ్యతను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాహితీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిశుద్ధికరణ యంత్రం విరాళం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు వాటర్ ప్యూరిఫైడ్ ఏర్పాటు చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. 1990-91 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల దృష్టికి మంచినీటి సమస్యను హెచ్ఎం వనం వెంకటేశ్వరరావు తీసుకురాగా రూ.30 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైడ్‌ను పాఠశాలలో ఏర్పాటుచేశారు. బుధవారం రిటైర్డ్ ఎంఈఓ జిల్లెల్ల జనార్దన్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లోకల బోయిన అనురాధ, శాగంటి స్వామి, కాలేశ్వరపు ఇందిరా దేవి, బాసాని విద్యాసాగర్, వైనాల కుమారస్వామి, ప్రకాష్ రెడ్డి, రఘు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువులగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-నడికూడ

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని చర్లపల్లి పశువైద్యాధికారి డాక్టర్ వినయ్‌ఆధ్వర్యంలో వెంకటాపూర్ లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలొ గోపాలమిత్ర సూపర్వైసర్ ప్రకాష్ రెడ్డి పశువైద్య సిబ్బంది రవీందర్, లాల్ సింగ్, గోపాలమిత్రలు హనుమంతరావు, చిరంజీవి అలాగే పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ రాకేష్‌కు గుల్బర్గా విశ్వవిద్యాలయం సత్కారం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్‌లో ఎన్ఐటీ స్టూడెంట్ యాక్టివిటీస్ అండ్ స్పోర్ట్స్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎ.రాకేష్‌కి 'ఎఫెక్ట్ ఆఫ్ ఇంటర్వెల్ ట్రైనింగ్ అండ్ కంటిన్యూయస్ ట్రైనింగ్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఏరోబిక్ ఎండ్యూరెన్స్ అండ్ ఎనరోబిక్ ఎండ్యూరెన్స్ అమొంగ్ మిడిల్ డిస్టెన్స్ రన్నర్స్ అఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఇన్‌తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు గుల్బర్గా విశ్వవిద్యాలయం, కర్ణాటక రాష్ట్రం ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీతో సత్కరించారు.

ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ అథ్లెటిక్స్‌పై పరిశోధనలు చేయాలనే ఆసక్తి ఉన్న యువపరిశోధకులందరికీ తన పరిశోధన ఉపయోగపడుతుందని పరిశోధన ఫలితాలు దేశ వ్యాప్తంగా ఉన్న ఫిజికల్ ఎడ్యుకేటర్‌లు, కోచ్‌లు, స్పోర్ట్స్ సైంటిస్టులకు సహా యపడతాయన్నారు.

స్విమ్మింగ్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

నవతెలంగాణ-సుబేదారి



చెన్నై ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించు అంతర్ విశ్వవి ద్యాలయాల స్విమ్మింగ్ పోటీల్లో ఆర్ట్స్ కళాశాలలో బీయస్సీ చదువుతున్న వర్షిని ప్రియ పాల్గొంటున్న ట్లు ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి విద్యార్థిని అభినందించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎంఈఓల సంఘీభావం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎంఈఓ ల సంఘీభావం తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏకశిలాపార్క్ ధర్నా చౌక్ వద్ద పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు హనుమకొండ జిల్లాలోని 14 మండలాల మండల విద్యాశాఖ అధికారులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉన్న కారణంగా మండల విద్యావనరుల కేంద్రాల్లో పనులు కుంటుపడ్డాయని, మీ న్యాయమైన కోరికలు ప్రభుత్వం మన్నించి తక్షణం మీ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు మనోజ్‌కుమార్, రామకృష్ణారాజు, మొగిలిచర్ల చంద్రమౌళి, తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే.క్రాంతికుమార్, హనుమకొండ వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి .షఫీ, శ్రీధర్‌గౌడ్, అర్చన, కరుణశ్రీ, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

పీసీలకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 96 బ్యాచ్ చెందిన 19మంది కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన హెడ్‌కానిస్టేబుళ్ళుగా పొందిన వారు బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలపడంతోపాటు అధికారులు అప్పగించిన పనులను నిజాయితీగా చేస్తూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని సీపీ అన్నారు.

పోలీసు కమిషనర్‌ను కలిసిన వారిలో హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, బాబు, స్వామి, దామోదర్ పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన మన్నెం అనంతరెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఇటీవల మరణించగా బాధిత కుటుంబానికి గ్రామరెడ్డి సంక్షేమ సంఘం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పలకల సాంబశివరెడ్డి, ఏదుల్లా విజేందర్‌రెడ్డి, కెతిపెల్లి రాజిరెడ్డి, కాంతాల కిరణ్‌రెడ్డి, కేతిపల్లి మోహన్ రెడ్డి, పలకల సుధాకర్ రెడ్డి, పలకల సాంబ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 23న వంశీరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ డైరెక్టర్ కంచరకుంట్ల మురళీధర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23న మడికొండలోని క్వాడ్రంట్ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఐఆర్‌సిఎస్ సభ్యులు పుల్లూరు వేణు, గంగాపురం వేణుమాధవ్, వెలుగటి మధుకర్ రెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి

నవతెలంగాణ-శాయంపేట



విద్యార్థులు విద్యలో రాణిస్తూ సత్ప్రవర్తన, క్రమశిక్షణతో సన్మార్గంలో పయనించాలని సిడబ్ల్యూసి సభ్యులు, సైకాలజిస్ట్ కజాంపురం దామోదర్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిరావు పూలే బాలుర గురుకులంలో సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం రిటైర్డ్‌డీఎస్‌పీ దామెర నరసయ్య అధ్యక్షతన జరుగగా ప్రధానవక్తగా ఆయన పాల్గొని మాట్లాడారు. పేదరికంనుంచి వచ్చిన విద్యార్థులంతా ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో విద్యపై ప్రధానంగా దృష్టికేంద్రీకరించాలని, ఏలాంటి తప్పుడు అలవాట్లకైనా దూరంగా ఉండాలన్నారు. ఒకలక్ష్యాన్ని ఏర్పరచుకొని తదనుగుణంగా కషిచేసి ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలనిసూచించారు. జీడికంటి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, కుటుంబంలోని వయోవృద్ధులను, ఉపాధ్యాయులను గౌరవించాలని, చక్కటిసంస్కారాన్ని అలవరచుకోవాలన్నారు. భూమిలో నుండి వెలువడే అనేక లోహాల్లో బంగారనికే విలువనిస్తారని, విద్యార్థులు కూడా విలువైన బంగారంలాగా విలువగా బతకాలని, ఉన్నతమైన చదువుకి పేదరికం అడ్డుకాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేవతి, ఏటిపి సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18 వరి ధాన్యం బస్తాల దొంగిలింత

నవతెలంగాణ-శాయంపేట

ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని 18 బస్తాలలో పంట పొలంలో నిలువ చేసుకోగా గుర్తుతెలియని వ్యక్తులు ధాన్యం బస్తాలను దొంగిలించిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల పరమేష్ కథనం ప్రకారం మండలంలోని వసంతపూర్‌కు చెందిన ఓదెలశివశంకర్ తనకున్న 20 గుంటల భూమిలో వరిపంట సాగుచేశాడు. పంటకోతలు పూర్తికావడంతో వరి ధాన్యాన్ని 18 బస్తాలలో నింపుకొని నిలువచేసి, మరుసటి రోజు మంగళవారం బస్తాలను ఇంటికి తెచ్చుకుందామని ఎడ్లబండితో పొలం వద్దకు వెళ్ళగా 18 వడ్ల బస్తాలు కనిపించలేదు. గుర్తుతెలియని వ్యక్తులు తన ధాన్యం బస్తాలను దొంగిలించారని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తహసిల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, మండల కో-ఆర్డినేటర్ ఎల్తూరి సూర్యమాదిగ, మల్లేశం మాదిగలు ఎల్కతుర్తి తహసిల్దార్ జగత్‌సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు

నవతెలంగాణ-కమలాపూర్



పరకాల-హుజురాబాద్ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ గూడూరుక్రాస్ వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపడుతామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్‌ను సిఐ హరికృష్ణ, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి ఎంపీడీవో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో వీలైనంత త్వరగా స్పీడ్ బ్రేకర్ సమస్యను పరిష్కరిస్తామని వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

సీఎంకప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో శాయంపేట

నవతెలంగాణ-శాయంపేట



హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న సీఎంకప్ జిల్లాస్థాయి పోటీల్లో వాలీబాల్ క్రీడల్లో శాయంపేట జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. వాలీబాల్ క్రీడలకు జిల్లాలోని 14 మండలాల నుండి 14 జట్లు పాల్గొనగా, శాయంపేట వాలీబాల్ జట్టు క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శించడంతో ద్వితీయ స్థానంలో నిలువగా, ప్రథమ స్థానంలో ధర్మసాగర్ జట్టు నిలిచింది. క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్లు అభినందించారు.

నవతెలంగాణ
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
గురువారం డిసెంబర్ 19, 2024

అక్రమంగా ఇసుక తరలింపు.. టిప్పర్లు పట్టివేత : ఎస్ఐ



నవతెలంగాణ-టేకుమట్ల

అక్రమంగా ఇసుక తరలిస్తుండగా టిప్పర్లను పట్టుకున్నట్టు ఎస్సై జి ప్రసాద్ బుధవారం తెలిపారు. ఇసుక లారీల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం రాత్రి టేకుమట్ల మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు. గర్మిళ్లపల్లి శివారులోని మానేరు వాగు వద్ద ఇసుక డంప్ పక్కన నాలుగు టిప్పర్‌లను గమనించి అక్కడే ఉన్న రెండు టిప్పర్ల డ్రైవర్లను విచారించి పెద్దపల్లి జిల్లాకు చెందినవిగా గుర్తించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి ప్రసాద్ తెలిపారు.

మిషన్ భగీరథ నీరు వృధా...



నవతెలంగాణ-గణపురం

మండలకేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన రెండు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో నీరు వ ధాగా పోతున్నది. ప్రధాన పైపులైన్ కావడంతో బుద్ధారం, కొండాపురం, సీతా రాంపురం, అప్పయ్యపల్లి, తదితర గ్రామాలకు దీని ద్వారానే నీరు వెళ్లాల్సి ఉంటుంది. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టి నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ -4 ద్వారా నూతనంగా ఉద్యోగం పొందిన పి రామకృష్ణ, పస్తం రాజు, పున్నం రాజును ఎస్సీ కార్పొరేషన్ శాఖలో జాయినింగ్ ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆఫీసులో ఇంతకుముందు ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉండేదని, ఇటీవల ఉద్యోగం పొందిన ముగ్గురిని తమ శాఖలో కేటాయించడం హర్షణీయమని అన్నారు. ఉద్యోగంలో అంకిత భావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని, ఎస్సీ కార్పొరేషన్‌కు మంచి పేరు వచ్చేలా పనిచేయాలని వారికి సూచించారు. అనంతరం నూతన ఉద్యోగులకు ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు శ్రీధర్ ఉన్నారు.



'ఏటీసీ' సేవలు అభినందనీయం

- ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య

పాఠశాలకు రూ. 50వేలతో సామాగ్రి అందజేసిన ఎన్ఆర్ఐ

నవతెలంగాణ-గణపురం

విద్యాభివృద్ధిలో అల్పెనీ తెలంగాణ కమ్యూనిటీ(ఏటీసీ) సేవలు అభినందనీయమని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. ఎటీసీ న్యూయార్క్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గర్రెపెల్లి శివశంకర్ కుమారుడు ఎన్ఆర్ఐ శశిధర్ నేతృత్వంలో సంస్థ ప్రతినిధులు గర్రెపెల్లి తిరుపతమ్మ, బలిదె వెంకటేశ్వర్లు దంపతులు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.50 వేలతో స్పోర్ట్స్, మ్యాథమెటిక్స్ మెటీరియల్, సౌండ్ సిస్టమ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... అమెరికాలో స్థిరపడి పుట్టిన గడ్డపై మమకారంతో ఎన్ఆర్ఐ గర్రెపెల్లి శశిధర్ వారి ఏటీసీ సంస్థ ద్వారా పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థులకు విలువైన సామాగ్రిని అందించడం అభినందనీయమని కొనియాడారు. దాతల చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలతో ఉన్నతిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్, ఎంపీపిఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, దేసు ప్రదీప్, ఓరుగంటి కృష్ణ, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమా రస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, సత్యనారాయణ, ముస్తాఖ్, హేమలత, సరిత, తిరుపతి పాల్గొన్నారు.




విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర

- కాకతీయుల చరిత్రను వివరించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో మండలంలోని చెల్పూర్ ఎంజీఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు చారిత్రక కట్టడాలపై విజ్ఞాన విహారయాత్ర లో భాగంగా బుధవారం సందర్శించారు. మొదట ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయానికి సందర్శించి అనంతరం కోటగుళ్ళకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గారికి కాకతీయుల చరిత్రను వాటి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వారి వెంట పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.



హస్తకళలో డిజైన్‌పై అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

హస్తకళశాఖ అస్టెంట్ డైరెక్టర్, సెంట్రల్ డైరెక్టర్ దివ్యరావు, డిజైనర్ రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం మహాదేవపూర్ మండలంలోని రైతు వేదికలో కుమ్మరి కులస్తులకు హస్తం కళలో డిజైన్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. గుజరాత్ మట్టి పాత్రల మాదిరిగా ఇక్కడ డిజైన్ చేసేందుకు శిక్షణ ఇప్పిస్తామని వారు అన్నారు. కులవృత్తుల వారందరికి సెంట్రల్ ఐడీ కార్డులు ఇప్పిస్తామని అన్నారు. ఎలక్ట్రానిక్ మిషనరీ సెంట్రల్ నుండి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం, పలిమెల మండలాల నాయకులు సముద్రాల తిరుపతి, పోతుగంటి సమ్మయ్య, దుబ్బాసి సమ్మయ్య, దారిపెల్లి మల్లయ్య, రమేష్ చేతరాశి ప్రసాద్, జిల్లా మాజీ అధ్యక్షులు ఆశడాపు దేవేందర్ పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ నేత 'అంబేద్కర్'



- ఎమ్మెల్యే సత్యనారాయణ రావు
- ప్రొఫెసర్ కంచె ఐలయ్య
- మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ చిట్యాల

దేశం గర్వించదగ్గ నేత, ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రాజ్యాంగ నిర్మాత, అందరి వాడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామ ప్రధాన కూడలి వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని దూడపాక నరేష్, ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి అన్నారు. అంటరానితనం నుండి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అవకాశాల కోసం అదృష్టాన్ని నమ్ముకోవద్దు విజ్ఞానాన్ని పెంపొందించుకోండని నిరూపించింది అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన జరగాలంటే వి ద్యార్థులకు, మహిళలకు, అంబేద్కర్ బుక్కులు చది వించాలని, అంబేద్కర్ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చదువుతూనే ఏదైనా సాధించవచ్చు అనేదానికి నిదర్శనం భారత రాజ్యాంగమేనని మేధావులు అన్నారు. అందులో భాగంగానే నేడు భారత రాజ్యాంగ ఆధారంగా పరిపాలన కొనసాగుతోందని, పేద బడుగు బలహీన వర్గాలు, బీసీ ఎస్సీ, మైనారిటీ, బహుజనులు అన్ని వర్గాల ప్రజల కోసం రిజర్వేషన్లు కల్పించింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ వాదులు, కవులు కళాకారులు, మేధా వులు, మెట్టపెల్లి సురేందర్,దాసరి రవీందర్, నలిగంటి శరత్, దుడపాక రమేష్, నరేష్‌కొల్లూరి భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహదేవపూర్

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుని వివరాలు పక్కాగా నమోదు చేయాలని, సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం మహాదేవపూర్ మండలంలో గంజి గంగమ్మ ఇంటి నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేలో ఏ ఒక్కరూ మిస్ కావొద్దని సూచించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో 2500మంది లబ్ధిదారులను సర్వే చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. సర్వే సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే ఎంపీడీఓ, ఎంపీవోలను సంప్రదించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మహదవపూర్ మండలం కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కూరగాయలు, బియ్యం భద్రపరచు స్టోర్ రూము, కిచెన్, ఆర్ఓ ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్, నూతన మెనూ చార్ట్‌లను పరిశీలించారు. నాణ్యత లేని వస్తువులు వినియోగించొద్దని సూచించారు. అనంతరం 8, 10వ తరగతి విద్యార్థులతో ముకాముఖీ అయ్యి 8వ తరగతి హిందీ, 10 తరగతి ఇంగ్లీష్ పాఠాలను చదివించి విద్యార్థులను అభినందించారు. 17 కంప్యూటర్లు అందుబాటులో ఉండగా కొన్ని పనిచేయడం లేదని మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ముక్తి వనం పార్కు అభివృద్ధికి చర్యలు

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరంలో ఉన్న ముక్తి వనం పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వ రంలోని ముక్తివనం పార్కును బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని అటవీశాఖ అధికారులకు సూచనలు ఇచ్చా రు. మహారాష్ట్రలోని సిరివంచ ప్రాంతం నుంచి వచ్చి న విద్యార్థులు, ఉపాధ్యాయులను ముక్తి వనం పార్క్ గురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముక్తి వనం పార్కు అభివృద్ధి చేయడం వల్ల పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కాళేశ్వర దేవస్థానానికి అతి సమీపంలో ఉన్నందున పార్కు అభివృద్ధి వల్ల ఈ ప్రాంతం ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి నవీన్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య ఎఫ్ఆర్‌వో ఆర్ రవి, ఎఫ్ఎస్ఓ ఆనంద్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బాధ్యతతో పనిచేస్తేనే ఉన్నతి

- హనుమకొండ డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

బాధ్యత ఇష్టంతో పనిచేస్తే ఆ శాఖకు వన్నె తేవడమే కాక వ్యక్తిగతంగా కూడా ఉన్నతస్థాయికి ఎదుగుతారని ములుగు నుండి బదిలీపై వెళ్లిన హనుమకొండ డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అన్నారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని మీటింగ్ హాల్‌లో బదిలీపై వెళ్లిన అప్పయ్యకు వీడ్కోలు సన్మాన మహోత్సవ సమావేశం బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ములుగు జిల్లాలో ఒక సాధారణ గిరిజన బిడ్డగా జన్మించి ఉన్నత చదువులు చదివి ములుగు జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా దాదాపు 8 సంవత్సరాలు పనిచేశాడని, జిల్లాలోని మారుమూల గ్రామాలను, వాగులు వంకలు దాటి అడవిలో, గుట్ట ప్రాంతంలో గిరిజనులు, గుత్తి కోయాలకు వైద్య సదుపాయాలు అందించినట్టు ఆయన సేవలను కొనియాడారు. గిరిజన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నత అధికారులు, మంత్రులు, ఇతర రాష్ట్ర గవర్నర్ చేత అభినందనలు అందుకున్న అప్పయ్య వైద్య సేవలు ఎనలేనివని అన్నారు. అనంతరం అప్పయ్యను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగ దీశ్వర్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ చంద్రకాంత్, ఆఫీస్ సూపరింటెండెంట్, ఇన్‌చార్జి డెమో సంపత్, డెమో ఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ గణేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బీఎస్కే టీం డాక్టర్స్, మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆఫీస్ డీఈఓ కిరణ్, సతీష్ అనిల్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి'



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. బుధవారం పాఠశాల విద్యాశాఖ తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లిశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె బుధవారం 9వ రోజు కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగులందరూ ర్యాలీ తీసి బతుకమ్మ ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు. పీఆర్‌టీయూ టిఎస్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు, ఎంఈఓ దేవనాయక్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక శిలా పార్కు వేదికగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేయాలని అన్నారు. అంతవరకు తక్షణమే పే స్కేల్ వర్తింపచేయాలని కోరారు. సమగ్ర శిక్ష రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె రాజయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునిత, మర జిల్లా బాధ్యులు మహేందర్ సుదర్శన్, చంద్రకళ, తిరుపతి, నరేష్, కనకలక్ష్మీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఆదర్శ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీతకు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ హుస్సేన్‌కు పిఎంటిప టిఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినయ్ కుమార్ ఆ ధ్వర్యంలో ఆదర్శ ఉపాధ్యాయులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు అంద జేశారు. అనంతరం రాష్ట్ర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రోగ్రెస్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు 5వ రోజు నిరసనలలో భాగంగా ఆదర్శ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశామన్నారు. 010 ద్వారా వేతనాలు ఇవ్వాలని గత పీఆర్సిలో నష్టపోయిన వారికి నేషనల్ సర్వీస్ కల్పించాలన్నారు. పిజిటిలను జెఎల్‌గా ప్రమోట్ చేసి కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను నోటిఫికేషన్ ద్వారా వెంటనే నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు అమరేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నార బాలయ్యకు సేవారత్న అవార్డు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన నార బాలయ్య జాతీయ సాహిత్య సేవారత్న అవార్డును అందుకున్నట్టుగా బిఎస్‌ఏ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అవార్డ్ కమిటీ నేషనల్ కమిటీ అధ్యక్షులు నల్లా రాధాకష్ణ చేతులమీదుగా బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో అవార్డ్ అందుకున్నట్లుగా తెలిపారు. బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆల్ ఇండియాలోని 27 రాష్టాల నుంచి సుమారు వెయ్యిమంది డెలిగేట్స్ హాజరునున్నట్లుగా తెలిపారు. బాలయ్య సేవరత్న అవార్డు తీసుకోవడంపై పలువురు అభినందించారు.

డేటాను సక్రమంగా నమోదు చేయాలి

- జిల్లా సంక్షేమ అధికారి కె చిన్నయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

పోషణ ట్రాకర్‌లో డేటాను సక్రమంగా నమోదు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి కే చిన్నయ్య సూచించారు. బుధవారం న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్(పోషణ,ఆరోగ్య సమాచారాన్ని సేకరణ)పై భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్‌కాలనీలోని సీడీపీఓ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ... న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్, పోషన్ ట్రాకర్ అమలులో సమర్థతను మెరుగుపరచడానికి నేషనల్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ పోషణ ట్రాకర్ ప్రాధాన్యత గురించి వివరిం చారు. నేషనల్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్‌సమగ్ర ఆరోగ్య సేవలు అందించడంలో పోషణ ట్రాకర్ కీలకమని, అందుకే సిబ్బందికి ఈ పథకాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ సమావేశ ప్రధాన లక్ష్యని అన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్స్ హోం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి , మహదేవ పూర్ సీడీపీవోలు, మల్లీశ్వరి, రాధిక,జిల్లా చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వనపర్తి అరుణ, సూపర్ వైజర్లు, బ్లాక్ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

దనసరి సూర్య ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రక్షిత, మైథిలీలు జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విషయం తెలిసిందే. అయితే ఈనెల 25 నుండి 31 వరకు హర్యానాలో నిర్వహించబడే జాతీయ సైన్స్ ఫెయిర్ కు విద్యార్థులు వెళ్ళనున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య రూ.15వేల ఆర్థిక సహాయం విద్యార్థులకు అందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడం వారిలో ఉ న్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కొయ్యడమల్లయ్య, బయో సైన్స్ ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ రెడ్డిని అభినందించారు.



ఘనంగా జిల్లాస్థాయి గణిత ప్రతిభా పోటీలు

నవతెలంగాణ- ములుగు

శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి గణిత ప్రతిభా పోటీలను తెలంగాణ గణిత ఫోరం ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి చందా భద్రయ్య నాయకత్వంలో పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని హాజరయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే గణితంపై పట్టు సాధించాలన్నారు. విద్యార్థుల గణిత నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న తెలంగాణ గణిత ఫోరం కార్యకలాపాలు ప్రశంసనీయమన్నారు. పోటీల విజయవంతం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ తెలంగాణ గణిత ఫోరం ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ ఇనుగాల సూర్యనారాయణ, టీఎంఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ కందాల రామయ్య, సెక్టోరియల్ అధికారి గుల్లపెల్లి సాంబయ్య, జిల్లా సైన్స్ అ ధికారి అప్పని జయదేవ్, ఏఎస్సిఓ సైకం శ్రీనివాస్ రెడ్డి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్, సైకం శ్రీనివాస్ రెడ్డి, సైన్స్ ఫోరమ్ అధ్యక్షులు శిరూప సతీష్ కుమార్, గణిత ఫోరమ్ జిల్లా సభ్యులు వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్‌లో చల్వాయి విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లాలో జరిగిన గణిత ఒలింపియాడ్‌లో జెడ్‌పిహెచ్ఎస్ చల్వాయి విద్యార్థిని ప్రతిభ చాటింది. ములుగు జిల్లా ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన గణిత ఒలింపియాడ్‌లో జిల్లాలోని ప్రతిభావంతులైన విద్యార్థుల మధ్య కఠినమైన పోటీలో, జెడ్‌పిహెచ్ఎస్ చల్వాయి విద్యార్థిని ప్రదర్శించిన ప్రతిభ శ్లా ఘనీయమైనది. తమ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని జిల్లాస్థాయిలో 3వ స్థా నాన్ని సాధించి పాఠశాలకు ఘనత తీసుకొచ్చిందని ప్రధానోపాధ్యాయులు కే. మ ల్లారెడ్డి సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యులు చంద్రా రెడ్డి, బి శ్యామసుందర్ రెడ్డి, ఎ రమాదేవి, ఎస్ శ్రీనివాసరావు, ఎం వెంకటంరమణమూర్తి, సిహెచ్ శంకరయ్య, ఎం సుధాకర్, జి సారయ్య సి హెచ్ బాబు దొర, వి అన్నపూర్ణ, పి శ్రీదేవి, డి స్వాతి, అవంతిక ప్రశంసించారు.

విద్యార్థుల నుండి తీసుకుంటున్న పరీక్ష ఫీజులు

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-జనగామ

'ఇంటర్ చదువులకు పేదవే విద్యార్థులు దూరం' అన్న 'నవతెలంగాణ' కథనానికి స్పందించిన ఇంటర్మీడియట్ విద్య అధికారులు విద్యార్థుల నుండి పరీక్ష ఫీజులను తీసుకుంటున్నారు. హాజరు శాతం తక్కువ ఉందనే నెపంతో విద్యార్థుల నుండి పరీక్ష ఫీజులు తీసుకోవడం లేదని, దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా రని ప్రచురించిన 'నవతెలంగాణ' కథనానికి అధికారులు స్పందించారు.జిల్లాలోని ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇప్పటివరకు పరీక్ష ఫీజులు చెల్లించని విద్యార్థులు ఎలాంటి షరతులు లేకుండా చెల్లించేందుకు ఫెసులుబాటును కల్పించారు.

గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-దేవరుప్పుల

న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తూ హైదరాబాద్‌కు తరలివెళుతున్న గ్రామ పంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేయడం శోచనీయమని జీపీ వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ మహిపాల్ రెడ్డి,ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ పుష్పలతకు వినతిపత్రంను అందజేశారు.

ఈ సందర్భంగా బత్తిని వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం దాటవేత ధోరణితో కాలం గడిపిందని ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇప్పటికీ కనీస వేతనం అమలు చేయాలేదన్నారు. మల్టీపర్పస్ విధానంను రద్దు చేయాలని ,అర్హులైన వారికి గ్రామ సెక్రటరీ లుగా పదోన్నతులు కల్పించాలని,ఆరోగ్య బీమా కల్పించాలని ,అక్రమ ఆరెస్టులకు బయపడేది లేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు అసంఘం నాయకులు ఎడెల్లి వెంకట్ రెడ్డి ,ఉత్తెపు అయిలయ్య ,మాచర్ల బిక్షపతి, మడికోండ నర్సింహ,రమణ,లావణ్య ,జయమ్మ ,సంజీవ తదితరులు పాల్గొన్నారు

శామిర్‌పేట నుండి సీపీఐ(ఎం)లో భారీగా చేరికలు



నవతెలంగాణ-జనగామ

జనగామ మండలం షామీర్ పేట నుండి వివిధ పార్టీల నాయకులు సీపీఐ(ఎం)లో చేరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం)కార్యాలయంలో విద్యార్థి సంఘ నాయకుడు ధర్మభిక్షం సారధ్యంలో సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబారాజు యాదగిరి, ఇర్రీ అహల్య, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్‌లు పార్టీ కండువాకప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఎం పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఉద్యమాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో యువకులు నాయకులు పార్టీలో చేరారన్నారు. ప్రస్తుతం దేశ రాజకియల్లో యువకులు రాజకీయాలకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. భూర్జువ దోపిడీ పాలకుల పార్టీల నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజల ఓట్లతో గెలిచి ఓట్లేసిన ప్రజలను మరిచి దోపిడీకి, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. యువతకు భవిష్యత్ లేకుండా దోపిడీ పార్టీలు వ్యవహరిస్తున్నాయన్నారు.యువత ఈ విషయాలు గమనించి సీపీఐ(ఎం)లో చేరి దేశ అభివృద్ధికి బాటలువేయాలని కోరారు. సీపీఐ(ఎం)లో చేరిన నాయకులు తాండ్ర సాయిలు (సాల్మన్ రాజ్) జనగామ జిల్లా ఉద్యమంలో పాల్గొని జైలు కి వెళ్లి వచ్చిన ఉద్యమ కారుడు నర్సిరెడ్డి , అనిల్, అఖిల్, మహేష్, ప్రేమలత యాదమ్మ సొప్పమ్మ, జార్జి తదితరులు ఉన్నారు.

మీరు ఇచ్చిన హామీని నెరవేర్చండి



నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ముఖ్యమంత్రి మీరు చాయ్ తాగే సమయంలో సమగ్ర శిక్ష ఉ ద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చండనిసమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాయకులు తాడూరి రమేష్, దయాకర్,రవీందర్ రెడ్డి లు కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం వద్ద టీ స్టాల్ ను ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష సంఘం జిల్లా నాయకులు శ్రీలత, రొయ్యల రాజు, గిరి, రాజ్ కుమార్, బాకీ వెంకటేశ్వర్లు, శివకుమార్, నరసింహులు, పుష్పలత, బుర్ర యాకస్వామి, బాలాజీ, హరిప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నర్సింగాపురంకు చెందిన ముత్యం వెంకన్న తాటి చెట్టు పై నుండి పడి రెండు కాళ్లు విరుగగా బుధవారం కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆయన ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పులి సుధాకర్ భార్య పులి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా పెదబాయి తండా మాజీ ఎంపీటీసీ సొసైటీ డైరెక్టర్ పులి సింగ్ భార్య రోడ్డు ప్రమాదంలో మతిచెందగా మాజీ ఎంపీటీసీ రామకోటి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ జిల్లా కార్యదర్శి బిక్షపతి ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు బిక్షపతి సురేందర్ రెడ్డి కప్పల రంగయ్య తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

28 నుండి 31 వరకు ఏపీజీవీబీ సేవలు బంద్



నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 28 నుండి 31 వరకు ఏపీజీవీబీ సేవలు బంద్ కానున్నాయని ఆ బ్యాంకు మేనేజర్ ఎ.సమీర్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా నామకరణం చేయడంతో ఖాతాదారులకు బ్యాంకు సేవలను జనవరి 1 నుండి అందిస్తామని తెలిపారు. ఒకే రాష్ట్రానికి ఒకే బ్యాంకు అనే కేంద్ర నిర్ణయంతో కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు తెలంగా ణలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు స్థానంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా నామకరణం చేస్తున్నారని తెలిపారు. 28 నుండి 31 వరకు బ్యాంకు సేవలు నిలిపివేయడంతో ఖాతాదారులు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు.

కుట్టుమిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కుట్టు శిక్షణ పొందిన నిరుపేద మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నందున అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.రవీందర్ బుధవారం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద నిరుద్యోగ కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని అప్గ్రేడ్ చేయాలనే ఉద్దేశంతో ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. అర్హులైన మహిళలు తమ దరఖాస్తులను టి జి ఓ బి ఎం ఎం వెబ్ పోర్టల్ ద్వారా **tgobmms.cgg.gov.in** ద్వారా ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5.30 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరములకు 9059679793, 9346951278, 9951933034 సెల్ ఫోన్ నెంబర్ల ద్వారా కార్యాలయం సమయంలో సంప్రదించలన్నారు.

ఇందిరమ్మ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి : ఆర్డీవో డిఎస్ వెంకన్న



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజలు ప్రజా పలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఇందిర మ్మ ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న పంచాయతీ కార్య దర్శుల కు సూచించారు. బుధవారం పాలకుర్తి లో గల గ్రామ పంచాయతీ వద్ద ఇందిరమ్మ ఇంటింటి సర్వేను పరి శీలించారు. ఈ సందర్భంగా డిఎస్ వెంకన్న మాట్లాడు తూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులుగా గుర్తించేందుకు సర్వేను నిర్వహించాలని తెలిపారు. సర్వేలో ఎలాంటి లోటుపాట్లు ఉన్న చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో ఏ రాములు, ఆర్ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా నమోదు చేయాలి

- బతుకమ్మకుంటలో పనులకు ప్రతిపాదనలు సమర్పించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని వెంకిర్యాల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్‌లు చేస్తున్న పరిశీలన తీరును క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సర్వే ప్రక్రియలో ఎటువంటి అలసత్వం వహించరాదని, దరఖాస్తుదారుల వివరాలను పక్కగా నమోదు చేయాలనీ, తప్పులకు తావులేకుండా పక్కాగా వివరాలను నమోదు చేయాలని సర్వేయర్ లకు సూచించారు. అనంతరం అదే గ్రామ పంచాయతీలో గల నర్సరీ ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో విత్తనాలను బ్యాగ్ లలో నింపే ప్రక్రియను పరిశీలించి, నర్సరీ నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక బతుకమ్మ కుంటను సందర్శించి, పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో బతుకమ్మ కుంట అభివద్ధికి చేపట్టాల్సిన పనులను గుర్తించి, ప్రతిపాదనల నివేదికను సమర్పించాలని మునిసిపల్ ఏఈని ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, వార్డు కౌన్సిలర్ లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలను పొందాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పోలీసులు నిబద్ధతతో విధులు నిర్వర్తించి ప్రజా మన్ననలను పొందాలని వరంగల్ నగర పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం స్టేషన్ ఘనపూర్ ఏసీపీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించి కేసుల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్య వహరిస్తే సహించేది లేదన్నారు. ప్రతీ పోలీసుస్టేషన్‌తో పాటుగా బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్లల్లో సిసికెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. నేర నియంత్రణకు మరింత శ్రమించాలన్నారు. స్టేషన్ కు వచ్చే ప్రజలతో క్రమశిక్షణ, గౌరవంతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక, సహనంతో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని కిందిస్థాయి అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ , ఎఏస్పీ మన్నన్ భట్, ఏసిపి భీమాశర్మ, స్టేషన్‌ఘన్‌పూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ జి. వేణు, రఘునాథ్‌పల్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఐ లు వినయ్ కుమార్, రమేష్, నరేష్, శ్రవణ్, నవీన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు సహకరించండి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనగామ జిల్లా సీపీఐ(ఎం) పార్టీ 3వ మహాసభలు ఈనెల 27,28 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల జయప్రదం కోసం ఇంటింటికి ప్రచారం మెగా క్యాంపియన్ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ప్రజల మేలుకోరే సీపీఐ(ఎం)పార్టీ జిల్లా మహాసభలు ఈనెల 27,28 తేదీల్లో నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్నాయని, 27న బహిరంగసభ జరుగుతుందని, సహకారం అందించాలని కోరారు. ఈ మహాసభల్లో గత మూడేళ్ల పోరాట అనుభవాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను ప్రజలకోసం పోరాటాలను ఉద్యమాలను రూపకల్పన చేస్తాయని అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలకు దేవాదుల ద్వారా సాగునీరు అందించాలని, ప్రతీ మండల కేంద్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పేదలందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని, తదితర సమస్యలపై ఈ మహాసభల్లో తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల కోసం నిత్యం పనిచేసే సీపీఐ(ఎం)పార్టీని ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, బొట్ల శేఖర్, మండల కార్యదర్శి మునిగెల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, కోడెపాక యాకయ్య, సుంచు విజేందర్, పొదల నాగరాజు, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్, గుండబోయిన రాజు, మహేందర్, బొడ్డు కరుణాకర్, మైలారం వెంకటేశ్వర్లు, కు ర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్, తోడంగల ఐలయ్య, ఎల్లయ్య, మునిగే నర సింహులు, కత్తుల రాజు, పల్లేరుల లలిత, కళ్యాణి, దాసరి సుమ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

హాకర్స్ జోన్‌లు ఏర్పాటు చేసి గుర్తింపుకార్డులు ఇవ్వాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా





నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణ కేంద్రంలో తోపుడు బండ్లు పండ్లు కూరగాయలు, పూల దుకాణాలు సోడాబండ్లు ఇతర వస్తువులు అమ్ముకునే చిరు వ్యాపారులతో హకర్స్ జోన్స్ ఏర్పాటుచేసి వెండర్లకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. బుధవారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జనగామ పట్టణ అభివృద్ధి పేరుతో మున్సిపల్, పోలీస్ అధికారులు, పోలీసు సిబ్బంది రోడ్లపై ట్రాఫిక్ అంశాల పేరుతో చిరు వ్యాపాలను బండ్లు పెట్టనివ్వకుండ బలవంతంగా తొలగించే ప్రయత్నం చేయడం వారి పొట్ట కొట్టడం కాదని ప్రశ్నించారు. వ్యాపారాలు చేసుకునే కడు పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా వారి బండ్లను తొలగించడం, వారిని ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. జనగామ పట్టణానికి ప్రణాళిక ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారని అన్నారు. పట్టణంలో హాకర్స్ జోన్స్ ఏర్పాటు చేయకుండా చిరు వ్యాపారులపై మున్సిపల్ ,పోలీస్ అధికారులు వేధింపులకు పాల్పడడం సరైంది కాదన్నారు.సుప్రీం కోర్ట్, హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారం చేసే వారిని గుర్తించి వారికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అదేవిధంగా వెండర్సతో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వెండర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలు ఉన్న జనగామ మున్సిపల్ అధికారులు కమిటీ వేయకుండా కాలయాపన చేయడం చిరు వ్యాపారుల పట్ల నిర్లక్ష ధోరణి ప్రదర్శించడమే అన్నారు.

నిరుపేదల ఉపాధిని కూడా మున్సిపల్ అధికారులు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులకు వెండర్ గుర్తింపు కార్డు కలిగిన వారందరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు. పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఆనుకొని రైల్వే స్టేషన్ నుండి నెహ్రూ పార్క్ మీదుగా బస్టాండ్ వరకు ఆకర్ష జోన్స్ ఏర్పాటు చేసి మార్కింగ్ పెట్టాలన్నారు. ఇప్పటికైనా మున్సిపల్, పోలీస్ అధికారులు చిరు వ్యాపారులపై వేధింపులు ఆపి వారు వ్యాపారాలు సజావుగా సాగేవిధంగా సహకరించాలని కోరారు.సమస్యలను పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, పట్టణాలలో, గ్రామాలలో సంతలు నిర్వహించుకుంటున్న వారందరినీ చైతన్యం చేసి ఐక్యం చేసి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక రూపొందించి ఉద్యమాలను ఉదతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో మన్సూర్‌కి అందించారు. కార్యక్రమంలో తోపుడుబండ్ల చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం కన్వీనర్ మెండే రమేష్, కో కన్వీనర్ మధు, సునీత, పద్మ, దానమ్మ, షరీపుద్దీన్, పిట్టల చిన్ని, నీల పద్మ రమ్య వరలక్ష్మి, ప్రమీల, మార్తమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వేతనాలకై కేజీబీవీ విద్యార్థుల ధర్నా



నవతెలంగాణ-జఫర్‌గఢ్

కస్తూరిబా బాలికల విద్యాలయంలో చదువుతున్న బాలి కల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఉపాధ్యా యులు విధులకు రాక, విద్యార్థుల చదువు కుంటుపడుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సాగరం క్రాస్ వద్ద కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులతో విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిరికొండ అర్జున్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాల టీచర్లు వారికి రావాల్సిన వేతనాలు గత కొన్నేళ్లుగా పెండింగ్లో ఉండడం లో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలు చేపడుతుండడంతో టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు సరైన విద్యా అందించాలంటే విద్యా బోధించడానికి టీచర్లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఇంటర్ చదివే విద్యార్థులకు పరీక్షలు రాయాలంటే వారికి విద్యా బోధించే వారులేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నల్ల తీగల శ్రీకాంత్, సిపిఎం కార్యదర్శి గుండెబోయిన రాజు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు రాహుల్, భరత్, డి.సౌమ్య, కే.సౌమ్య తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నేరరహిత సర్కిల్‌గా పాలకుర్తిని తీర్చిదిద్దాలి

- జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్




నవతెలంగాణ-పాలకుర్తి

శాంతి భద్రతలను కాపాడుతూ నేరరహిత సర్కిల్‌గా పాలకుర్తిని తీర్చిదిద్దాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ పోలీసులకు సూచించారు. బుధవారం పాలకుర్తి సీఐ కార్యాలయాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్యతో కలిసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. భూ సమస్యల్లో తలదూర్చరాదని, భూసమస్యలను పట్టించుకోకూడదు అని సూచించారు. ప్రజలతో మమేకంగాఉండేందుకు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని వారికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కొత్తవ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే సమాచారం అందించే విధంగా గ్రామస్తులను చైతన్యం చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై దృష్టిపెట్టాలని, సైబర్ నేరగాళ్ల మోసాలకు మోసపోకుండా విద్యార్థిని, విద్యార్థులను చైతన్యం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతకు ముందు పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి డిసిపి రాజమహేంద్రనాయక్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు దూలం పవన్‌కుమార్, ఎం.లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, చింత రాజు, యు.సజన్‌కుమార్, ప్రొఫెషనరీ ఎస్సై శ్రావణ్ కుమార్‌లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ పోగుల సారంగపాణి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు కలదని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పోగుల సారంగపాణి అన్నారు. బుధవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బా లురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు మండలంలోని చాగల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి చదువుతో పాటుగా క్రీడలు విద్యార్థి దశ నుంచే అవసరమని అన్నారు. క్రీడల ద్వారాస్నేహాభావంతో పాటు మానసిక ఉల్లాసం,శరీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. బాలికల జట్టుకు ఎంపికైన క్రీడాకారిణిలు ఈనెల 22నుండి 25వరకు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూలులో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జనగామ జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27నుండి 30వరకు, జిల్లా కేంద్రంలో నిర్వహించబడు జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొమురయ్య, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తో టకూరి గట్టయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోగుల నరేందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ తోటకూరి వెంకటేశ్వర్లు, అన్నదాతలు ఇంజపూరి హరీష్, దండ్రె సమ్మయ్య, ఎంజెఆర్ దాబా యాజమాన్యం,వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, మోహన్, సుధాకర్, అన్నెపు కుమార్, నాయకులు చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో చోరీ

- నగలతోపాటు రూ.50వేల అపరహణ

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిని టార్గెట్‌చేసిన దొంగలు యధేచ్ఛగా చోరీకి పాల్పడుతు న్నారు. తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ గా చేసుకొని దొంగలు దొంగతనాలకు పాల్పడటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.పాలకుర్తితో పాటు మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లతో పాటు ఒంటరిగా నివాసం ఉంటున్న మహిళలను దొంగలు దష్టి పెట్టారని, అందులో భాగంగానే పాలకుర్తిలో తాళం వేసి ఉన్న ఇంటిని దొంగలు దృష్టిపెట్టి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. మండలంలోని కిష్టాపురం తండా పంచాయతీకి చెందిన బాదావత్ లలిత హనుమకొండలో ఉద్యోగం చేస్తూ గత కొన్నేళ్లుగా పాలకుర్తిలోనే ఇల్లును నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఈనెల 11న ఉద్యోగానికి వెళ్లిన లలిత 18న పాలకుర్తిలో గల ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉందని, ఇంట్లో ఉన్న సుమారు 13 తులాల నగలు, వెండితో పాటు రూ.50వేల నగదును అపహరించారని పోలీసులకు లలిత బుధవారం ఫిర్యాదు చేసింది. నగలతో పాటు నగదును దొంగలు అపహరించడంతో డాగ్ స్క్వాడ్ తో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు.

కార్మికుల దీవెనలతోనే ఉన్నత పదవులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయూసీ - 327 విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రత్యేక సన్మానం జరిగింది. జనగామ జిల్లా రఘునాథపల్లి గ్రామానికి చెందిన నీలం ఐలేష్ ను బుధవారం యూనియన్ భవనంలో 327జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కష్టే, పట్టుదల కార్మికుల దీవెనలతో తనకు పదవి వరించిందని రాష్ట్ర నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్తాన న్నారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల అన్ని సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసి, నాయకులు సంజీవరెడ్డి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ సహకారంతో సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో స్టేట్ చీఫ్ వైస్ ప్రసిడెంట్ సిహెచ్.నరేందర్‌రెడ్డి, బి.వీరాంజనేయులు జనగామ డివిజన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి విజయ్‌కుమార్, ఘనపూర్ డివిజన్ అధ్యక్షులు ఓ.యాదగిరి, కార్యదర్శి బి.రాజ్ కుమార్, వ ర్కింగ్ ప్రసిడెంట్ ఎండి. ఫయాజ్, గబ్బేట సుధాకర్, క్రిష్ణమ రాజు, నరో త్తంరెడ్డి, రమేష్, మధు, వి.శ్రీధర్, అన్వర్, ఎం.మహేందర్, నరసింహా రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్వే సమగ్రంగా నిర్వహించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే సమగ్రంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా సర్వేయర్ లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరిస్తున్న తీరును పర్యవేక్షించి, తగు సూచనలు అందించారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నారని ప్రశ్నించారు..? సర్వేను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు కృషి చేయాలని, దరఖాస్తుదారుల సమగ్ర వివరాలను ఎలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా ఖచ్చితత్వంతో యాప్ లో పొందుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:



జిల్లా కేంద్రంలో ఈనెల 26, 27 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని అ సంఘం జిల్లా కో- కన్వీనర్ జి.సూర్య ప్రకాష్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర సమావేశాల గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఒత్తిడికి తట్టుకోలేక విద్యార్థులు రోజురోజుకు ఆత్మహత్య చేసుకుంటున్నారని, విచ్చలవిడిగా నడుపుతున్న కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు జరగనున్న సమావేశాలలో చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు మనోజ్, తనీష్, వరుణ్, అఖిల, భార్గవి, వినయ్, అనిల్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికై పోరాటాలే ఏకైక మార్గం..

సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే ఏకైక మార్గమని సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణం పెరుమాండ్ల భవన్‌లో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ వార్డు భాద్యుల సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారమే ఎజెండా గా వార్డు బాధ్యులు ఉద్యమాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని 36వార్డులో కమిటీలు వేసి సమస్యల అధ్యాయనికి ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం ప్రజలనుండి అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. పోడుభూములకు పట్టాలు,



స్మశాన వాటికలు, పెన్షన్‌లు, రేషన్ కార్డులు, సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు, పేదలు వేసు కున్న గుడిసెలకు పట్టాలివ్వాలన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, లేని ఎడల ప్రభుత్వ భూములలో జెండాలు పాతి పట్టణంలోని ఇండ్లు లేని వాళ్లకు ఇంటి స్థలాలు ఇస్తామని, స్థానిక సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాధుల శ్రీనివాస్, సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, టూ టౌన్ ఏరియా కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు చింపిరి యాకయ్య, బానోతు వెంకన్న హేమానాయక్ కుమ్మరి కుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, నక్క సైదులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

అధికారులు వసతి గృహాలు, పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలి
కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని వసతి గృహాలు పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలు, పాఠశాలలు తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అన్ని వసతి గృహాల సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సంబంధిత అధికారులతో కలిసి పాఠశాలలు, వసతి గహాల అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలలో పాఠశాలలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, చిన్న చిన్న మైనర్ రిపేర్, డ్రైనేజ్ సిస్టం, తాగునీరు ఆర్వో ప్లాంట్స్, విద్యుత్ సౌకర్యాలు, డోర్స్, విండోస్ రిపేర్లు, అంతర్గత పనులు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. డైట్ మెనూ చాట్ ప్రకారం రుచికరమైన ఆహారం షెడ్యూల్ ప్రకారం పిల్లలకు అందించాలని, శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, పిల్లలకు మానసిక నైపుణ్యత మీద అవగాహన కల్పించాలని, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ వెల్ఫేర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, మోడల్ స్కూల్స్, అన్ని విద్యాసంస్థలు ప్రతినిత్యం విద్యార్థులను గమనిస్తూ పాఠశాలలోని ఏవైనా పెండింగ్ పనులు ఉంటే సంబంధిత సిబ్బందికి తెలియపరచి పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీపీహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డీహెచ్‌వో మరియన్న, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రమ్, డీటీడబ్ల్యువో సైదానాయక్, డీఎవో విజయనిర్మల, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్, డీఈ అరుణ్‌కుమార్, సీపీవో సుబ్బారావు, డీపీవో హరిప్రసాద్, డీఎఫ్‌వో వీరన్న, డీసీవో ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీసీవోలు, ఆర్‌సీవోలు తదితరులు పాల్గొన్నారు.

6వ మహాసభలను జయప్రదం చేయండి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలు డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండలో జరుగుతాయని రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి అన్నారు. ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జిల్లా టీఎస్ యూటీఎఫ్ భవనంలో బుధవారం జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో జరిగే రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యలపై, వివిధ విద్యారంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామమన్నారు. మహాసభల మొదటి రోజు నల్లగొండ పట్టణంలో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, బహిరంగ సభలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి, రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ సభ్యులు పాల్గొంటారన్నారు. ఈమహాసభలలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని



అమలుపై, 317లో స్థానికత కోల్పోయిన వారి సమస్యలపై, కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలని, పలు విద్యారంగా సమస్యల పరిష్కారంపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ చేస్తామన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్, ఉపాధ్యక్షులు ఎస్.స్వప్న, కోశాధికారి కె.నాగమల్లయ్య, కార్యదర్శులు జి.వివేక్, పి.మంజుల, డి.హుస్సేన్, ఎం.మంజుల, ఇ.రమేష్, బి.హరినాయక్ పాల్గొన్నారు.

మండలంలో.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొద్దుగొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వేను, అయోధ్యపురం, దామరవంచ, గూడూరులలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం తనిఖీ చేపట్టారు . మొదట బొద్దుగొండ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం సిబ్బంది సర్వే నిర్వహించాలని, పక్క సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించి ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాగస్వాములను చేస్తూ నిబంధనల ప్రకారం ఎలాంటి



ఇబ్బందులు లేకుండా సర్వే చేపట్టాలని సూచించారు. తదుపరి దామరవంచ గ్రామంలో గిరిజన కార్పొరేషన్, అయోధ్య పురం, ఐకెపి ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు, పలు సూచనలు ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలు నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గూడూరు మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ షెడ్యూల్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, వసతి గృహంలో పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని స్టడీ రూమ్, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా ప్రణాళిక ప్రకారం విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, ఈతనిఖీలలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్‌లు పాల్గొన్నారు.

అనుమతులు లేని మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

ఎక్సైజ్ శాఖకు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు

నవతెలంగాణ-గూడూరు

అనుమతులు లేకుండా హోల్‌సేల్ మద్యం షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో అధిక ధరలను నియంత్రించాలని కోరుతూ గూడూర్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో మూడు షాపులకే మద్యం విక్రయించే అనుమతులు ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులకు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని, దీంతో మండల కేంద్రంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అధిక ధరలకు అమ్ముతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు తక్షణమే బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. తక్షణమే అనుమతి లేకుండా కొనసాగుతున్న హోల్‌సేల్ మద్యం షాపును సీజ్ చేసి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ. రహీంపాషా, సీనియర్ నాయకులు సంపంగి రాములు, ఎదునూరి వెంకన్న, భూక్య సురేష్‌నాయక్, పొనుగోడు మాజీ సర్పంచ్, ముదురు భిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

నవతెలంగాణ-చిన్నగూడూరు



కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ యువనేత రావుల ప్రమోద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ఆదేశాల మేరకు ముమ్మరంగా ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యువ నేత రావుల ప్రమోద్‌రెడ్డి, ఎంపీడీవో రామారావు లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ నాయకత్వంలో మండల కేంద్రం ఇంకా అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్వే అధికారులు భాస్కర్, మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడిపెల్లి పద్మ, కంచపెల్లి ఎలమ్మ, ఉప్పలయ్య, చట్లా రామచంద్రు, జంపాల శ్రీనివాస్, మద్దెల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, సీనియర్ నాయకులు దొంగారి నర్సయ్య నీలం శంకరయ్య, పులి నరసయ్య, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కార్యదర్శి బర్పటి రణధీర్, యూత్ నాయకులు కంచనపెల్లి ఉపేందర్, కంచనపెల్లి యాకన్న, దుద్దెల గణేష్, పులి వెంకన్న, వెంకన్న, హబీబ్, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) నాయకులు బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం వీరారం గ్రామంలో పట్టాలిచ్చిన దళిత లబ్ధిదారులకు వ్యవసాయ సాగు భూమి ఇవ్వాలని అంబేద్కర్ అభయ హస్తం కింద అరులైన ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. దళిత కాలనీని సందర్శించి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు, ప్రభుత్వ భూముల పంపిణీ దళిత ఉద్ధరణ పథకాలు అమలు చేసి దళితులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన పోరాటం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈసర్వే కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య, అసైన్‌మెంట్ భూమి పట్టాదారులు గంట భద్రయ్య, గంట నాగయ్య, గంట శ్రీనివాస్, ఏర్పుల రవి, దర్శనపు పుల్లయ్య, గుండె వీరయ్య, భాష్పంగు వెంకన్న, మల్లయ్య, వెంకన్న, రావులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలి..

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న

మరిపెడ మున్సిపాలిటీలో పేదలు నిర్మించుకున్న పక్కా గృహాలకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని మున్సిపల్ అధికారులను సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఇంద్ర కాలనీలో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం మందుల బజార్‌లో సర్వే నిర్వహించారు. ఈసర్వే కార్యక్రమంలో పట్టణ నాయకులు బాణాలు ఎల్లయ్య స్థానికులు ఓర్సు మల్లయ్య, సంపంగి రామస్వామి, ఎల్లమ్మ, జంపయ్య, శ్రీను వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల ఎంపికలో పార్టీల జోక్యం లేకుండా చూడాలి

ఉత్సాహంగా కొనసాగుతున్న సీపీఐ(ఎం) సర్వే

నవతెలంగాణ-గార్ల:



ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీ ఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు కోరారు. సీపీఐ(ఎం) అధ్వర్యంలో గార్ల, సీతంపేట, పినిరెడ్డిగూడెం తదితర గ్రామాలలో బుధవారం ఇంటింటి సర్వే ను ఉత్సాహం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు రావాలంటే రాజకీయ పార్టీలు, ఇందిరమ్మ కమిటీల ప్రమేయం లేకుండా ఉండాలని ప్రజలు సర్వే బృందం దృష్టి కి తీసుకువచ్చారు. ఈసర్వే లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డిపాటి రాజారావు, వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, డి.కై బాబు, శాఖ కార్యదర్శులు అలువాల రామకృష్ణ, వంగూరి కొండయ్య, కుంట రామకృష్ణ, సభ్యులు ఎం.అశోక్, ఎస్.నాగరాజు, జి.వీరభద్రం, టి.శంకర్, జి.సీతారాం, కార్యకర్తలు ఉన్నారు.

రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలి

సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రైతుల oదరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు మండలం గుర్తూరు, జమస్తాన్ పురం గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎక్కువగా చెప్పిన సమస్యలు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులు, సైడ్ కాలువలు, ఇండ్లు లేవని చెప్పడంతో పాటు అనేక సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి తప్పదని హెచ్చరించారు. ఈసర్వే కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గుద్దేటి సాయి మల్లు, ఉమ్మ గాని యాకయ్య, మర్క సుధాకర్, దొమ్మటి సోమయ్య కొత్త వెంకటరెడ్డి, కొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-బయ్యారం:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వపరంగా లభించే సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నారని వెంటనే అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మండా రాజన్న నంబూరి మధు, అంగిరేకుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వల్లాల వెంకన్న, బల్లెం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ కాలనీలు నిర్మించాలి

సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం స్టేషన్ లోని కట్టు కాలువలో సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటి సర్వే బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజ్ మాట్లా డుతూ కట్టు కాలువ వెంబడి గత 40 సంవత్సరాల నుండి నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వారు మార్కెట్‌లో, ఆయా మిల్లులో కూలి పనులు చేసుకుంటూ గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, ఇప్పటికీ టార్పాలిన్, రేకుల కింద నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ కాలనీలు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల వస్తువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వేల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆదేశానుసారం, బుధవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం నేతృత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులైన ధరణి, మేడ్ విజన్, నిక్కా హెల్త్ కేర్ సెంటర్, తేజస్వి నర్సింగ్‌హోం, మైత్రి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ వారు అందించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన ధరల పట్టికను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆస్పత్రిలో సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈతనిఖీలలో హెల్త్ ఎడ్యుకేటర్ కేవీరాజు, ఎల్‌డి కంప్యూటర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే హద్దు రాళ్ల తొలగింపు..!

రైతులు రహీం నరసయ్య, శ్రీనివాస్‌ల ఆవేదన
తప్పుడు సర్వే నెంబర్లతో ధరణి పుస్తకాల మార్పులు..
న్యాయం చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటాం..

నవతెలంగాణ-మరిపెడ



తమ వ్యవసాయ భూమి కబ్జాకు యత్నించడమే కాకుండా తమపైనే తప్పుడు కేసులు పెట్టి ఓవ్యక్తి వేధింపులకు గురి చేస్తున్నాడని, తమ సమస్య పరిష్కరించకుంటే కుటుంబంతో సహా కలిసి ఆత్మహత్య తప్ప మరో మార్గం లేదని మరిపెడ పరిధిలో బాధిత రైతులు తెలిపారు. రైతులు కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గ్రామానికి చెందిన షేక్ రహీముద్దీన్ గుండెపుడి గ్రామ శివారులో వంశపారంపర్యంగా వచ్చిన ఆరుఎకరాల వ్యవసాయ భూమి ఉంది. గుండెపుడి గ్రామానికి చెందిన రైతులు ఉర్లకొండ నరసయ్య, ఉర్లకొండ శ్రీనివాసులకు ఐదు ఎకరాలు, మూడు ఎకరాలు చొప్పున వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. చాలా సంవత్సరాల క్రితం మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి పీరియడ్‌లో వ్యవసాయ భూముల మధ్యలో ఉన్న డొంక దారిని వదిలివేసి వ్యవసాయ భూముల మధ్య నుండి కొత్త రోడ్డు మార్గం నిర్మించడంతో ఆనాడు రైతుల భూములు కోల్పోయారని రహీం, శ్రీనివాస్, నరసయ్యలు తెలిపారు. ఆక్రమంలో అప్పటి అధికారుల సూచన మేరకు రైతులు పక్కనే ఉన్న పాత డొంకదారిని కలుపుకొని గత 30, 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారని, ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో రైతు కొద్దిరోజుల క్రితం తన వ్యవసాయ భూమికి వెళ్లడానికి దారి కోసం 22 గుంటల భూమి రహీం పూర్వికుల వద్ద నుండి కొనుగోలు చేసిన భూమిని సదరు రైతు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, కొనుగోలు చేసిన భూమితో పాటు అక్రమంగా మరో ఎకరం భూమి పట్టా చేసుకున్నాడని, పాత డొంక దారికి సర్వే నెంబర్ లేకున్నా తప్పుడు సర్వే నెంబర్లతో ధరణి బుక్ పొందడమే కాకుండా నెల రోజుల క్రితం తాము ముగ్గురం ఎవరు వ్యవసాయ క్షేత్రంలో లేనప్పుడు అక్రమంగా ప్రవేశించి తమ పొలంలో హద్దు రాళ్లు పాతి భూములను తారుమారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రశ్నించి ఆరాళ్లను తొలగించడంతో తమపై సంబంధం లేని తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రైతులు ఆరోపించారు. తమ భూమిని కబ్జాకు యత్నించడమే కాకుండా, దాడిచేశారంటూ, ఆస్తులు ధ్వంసం చేశారంటూ, పంట నష్టం చేశారంటూ తిరిగి తమపైనే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నాడని, తాము కూడా కోర్టులో కేసులు వేశామని, పెద్దమనుషుల సమక్షంలోకి పిలిస్తే రాకుండా తప్పించుకుంటున్నాడని, ఆయన వ్యవసాయ భూమికి డిమాండ్ రావాలని రోడ్డు వైపు ఉన్న తమ భూములను తక్కువ రేటుకు అడిగితే ఇవ్వలేదని అక్కసుతో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, రాత్రి వేళల్లో క్షుద్ర పూజలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, తమ వ్యవసాయ క్షేత్రంలో నెలకొల్పిన హిందూ దేవతల ప్రతిరూపాలను ధ్వంసం చేశాడని ఆరోపించారు. తమకు న్యాయం చేసి తమ భూమి తమకే దక్కేలా చేయాలని లేనట్లయితే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం తమకు లేదని వేడుకుంటున్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ పచ్చగా ఉన్న గ్రామంలో కొందరు అక్రమాలకు పాల్పడుతూ పేద రైతుల భూముల కబ్జాకు ప్రయత్నించడం భావ్యం కాదని ఎవరి భూములు ఎక్కడ ఉన్నాయో గ్రామంలో విచారణ చేస్తే అధికారులకు తెలుస్తుందని, వెంటనే భూముల కబ్జా యత్నాలు మానుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హితవు పలికారు.

జీపీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించండి

సీఐటీయూ జిల్లా కమిటీ

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామ పంచాయితీ కార్మికులకు బకాయి వేతనాలను చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న కార్మికులను అక్రమంగా జిల్లా వ్యాప్తంగా అరెస్ట్‌లు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు తెలిపారు. ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యలు పరిష్కరించకుండా తొందరపాటుతో అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల మానవహారం

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద చేస్తున్నటువంటి సమ్మెలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో భిక్షాటన చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అంద అందజేసి మానవహారం నిర్వహించారు ఈసందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న మాట్లాడుతూ సీఎం ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకొని రాష్ట్రంలో ఉన్న 19,000 మంది సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చారు. గార్ల మండలం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఉద్యోగులకు భోజనాలు అందజేశారు. ఈ సమ్మెలో సమగ్ర శిక్షలోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం కప్ ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి నుండి (అనగా) 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న జిల్లా స్థాయి ముఖ్యమంత్రి క్రీడా కప్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. బుధవారం కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వారికి కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆయన వెంట మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

డోలక్ మధుకు నేషనల్ కళా రత్న అవార్డు



నవతెలంగాణ-మహదేవపూర్

న్యూ ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ నేషనల్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామానికి చెందిన చిలుముల మధుబాబుకు అవార్డు లభించింది. ఆయన ప్రతిభను గుర్తించి కళారంగంలో బెస్ట్ డొలకిస్ట్ నేషనల్ కళారత్న అవార్డును అధ్యక్షులు నల్ల.రాధాకృష్ణ ప్రదానం చేశారు. మారుమూల నిరుపేద కుటుంబంలో జన్మించిన మధుబాబు కళారంగంలో తనదైన ముద్రను వేసి అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న మహదేవపూర్ మండల వాసులు మధుబాబును బుధవారం అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-గణపురం


గణపురం మండల కేంద్రానికి చెందిన బత్తుల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాల్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మైనార్టీ జిల్లా నాయకులు మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, టౌన్ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున్‌గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల మహేష్‌గౌడ్, మైనార్టీ మండల నాయకులు జానీ, సీనియర్ నాయకులు రఘుపతి గౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల సుగుణ, ఇరికి పవన్, తదితరులు పాల్గొన్నారు.

వనదేవతల ఆలయాలకు నూతన ఆకృతి !

- మేడారంలో సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణం
- యాదగిరిగుట్ట తరహాలో రూపొందించిన ఆలయ డివిజన్లు విడుదల
- త్వరలో పనులు చేపట్టి నిర్మాణం పూర్తి చేయనున్న ప్రభుత్వం

నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరైన మేడారానికి మహర్దశ పట్టనుంది. ఇప్పటివరకు చిన్న చిన్న ఆలయాల్లో ఉన్న వనదేవతలు ఇకపై పెద్ద పెద్ద ఆలయాల్లో కొలువుదీరనున్నారు. ఈ మేరకు.. మేడారం సమ్మక్క, సారలమ్మకు కొత్త ఆలయాలు నిర్మించేందుకు ప్రభు త్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే భారీగా నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు టెండర్ ప్ర క్రియ కూడా పూర్తి చేసింది. దీంతో.. ఆలయ



నిర్మాణ పను లు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే మాహాజాతర నాటికి ఆలయం నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అడవి దేవతలకు ఆలయాలు నిర్మించనున్నా రు. ఇన్నాళ్లు వనంలోనే ఉన్న వనదేవత లు (అమ్మవార్లు) ఇ కపై గుడిలో కొలువుదీరనున్నారు. మేడారం అభివృద్ధిపై ఫో కస్ పెట్టిన రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పటికే పలు పనులు చే పట్టగా.. ఇప్పుడు సమ్మక్క సారక్క అమ్మవార్లకు ఆలయాలు నిర్మించాలని నిర్ణయించింది. అయితే.. 1971లో దేవాదా యశాఖ వనదేవతలైన సమ్మక్క, సారక్కకు ఆలయాలు నిర్మిం చింది. కాగా, అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల తాకిడి రోజు రోజుకు ఎక్కువవుతుండటంతో జాతర సమ యంలో ఇబ్బందిగా మారింది. దీంతో అమ్మవార్లకు ఆల యాలు నిర్మించాలని



అక్కడి పూజలకు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు.

మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాలు

పూజారుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న దేవాదా య శాఖ ఈ ఏడాది (2024 మార్చి) మహాజాతర ముగిసిన వెంటనే ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో, నవంబర్‌లోనే ప్రభుత్వం రూ.1.92కోట్లు మంజూరు చేసింది. కాగా, ఆలయ ని ర్మాణాలకు టెండర్లు పిలవగా ఆ ప్రక్రియ కూడా ఈ నెల 12న పూర్తైంది. దీంతో, త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. 2026లో నిర్వహించే మహా జాతర నాటికి ఆలయాల పనులు పూర్తి చేయాలన్న పట్టు దలతో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే నిధులు కూడా ముం జూరు కావటంతో.. పనులు వేగంగా జరుగుతాయని.. త్వర లోనే మేడారం రూపురేఖలు మారనున్నాయని సందర్శకులు భావిస్తున్నారు.

ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు



ఈనెల 12న టెండర్ ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి, ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా, ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు చేప డతాం. ప్రారంభం కాగానే పనులు తొందరగా పూర్తి చేసేలా కార్యచరణ ప్రారంభిస్తున్నాం. పూజా కార్యక్రమాలకు భంగం వాటిల్లకుండా అన్ని ఏర్పాట్లు తీసుకుంటున్నాం.

-రాజేంద్రం, మేడారం ఈవో



తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ విజయవంతం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం టీబీఎస్‌ఎఫ్ అధ్యక్షులు బి.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ విజయవంతం అయింది. అత్యధిక మార్కులతో జంగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ అజయ్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీఎంఓ సామల రమేష్, భూపాలపల్లి ఎంఈఓ దేవానాయక్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి హాజరయ్యారు. మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన పదవ తరగతి విద్యార్థులు 11 మండలాల నుండి జిల్లాస్థాయి టాలెంట్ టెస్టకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి సైన్స్ ను పరిసరాలను పరిశీల ద్వారా అభ్యసించాలని సూచించారు. జీవశాస్త్ర అధ్యయనం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉంటాయని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం అభివృద్ధి చెందాలంటే, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని, వినూత్న ఆలోచనలు పెంపొందించుకోవాలని కోరారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఈనెల 28న జరగనున్న రాష్ట్రస్థాయి టాలెంట్ లో పాల్గొంటారని తెలిపారు. టాలెంట్ టెస్ట్ కే. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించామని రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్. మార్క వీణావాణి తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బయాలజీ టీచర్ ఫోరం ఆర్థిక కార్యదర్శి ఎస్ కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్రి శ్రీనివాస్, మామిడి సురేష్, హెచ్ సమ్మయ్య, సునీల్, సంపత్ కుమార్, రాజు, ఈ కుమారస్వామి, సేవా నాయక్, కరుణశ్రీ, సువర్ణ, కామిడి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు తాడ్వాయి విద్యార్థులు



నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా క్రీడాకారులను వెలిగి తీసేందుకు గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్- 2024 పోటీలను ప్రభుత్వం నిర్వ హిస్తుంది. అందులో భాగంగా ఇప్పటికే ఈ పోటీలు ప్రారంభం కాగా గ్రామీణ స్థాయిలో ముగిశాయి. మంగళవారం నుంచి రెండు రోజులపాటు జిల్లా స్థాయి పోటీలు జాకారంలోని సోషల్ వెలేఠర్ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తాడ్వాయి మండల విద్యార్థిని, విద్యార్థులు కబడ్డీ క్రీడల్లో ప్రథమ స్థానం (మొదటి స్థానం) లో ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి కబడ్డీ క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరికి గోల్డ్ మెడల్ సర్టిఫి కెట్ బహుకరించారు. కాగా విద్యార్థినీలు, విద్యార్థులు (బాలికలు, బాలురు) ప్రథ మ స్థానంలో ప్రతిభ కనబరిచినందుకు మండల తాసిల్దార్ గిరిబాబు, ఎంపీడీవో సుమన వాణి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు అభినందించారు. డివైఎస్‌ఓ తుల రవి, అథ్లెటిక్స్ ఇన్చార్జి, ఏటూర్ నాగారం ఐటి డిఏ స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి వెంకటే శ్వర్ రెడ్డి, ఎస్‌జిఎఫ్‌ఐ సెక్రెటరీ బల్గూరి వేణు, పీఈటీల సంగం అధ్యక్షులు గుం డెబోయిన మల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, గడ్డం లక్ష్మీనారాయణ, ఊకే పున్నం చందర్, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రామం మండల స్థాయిలో ప్రతిభ చూపిన వారికి జిల్లాస్థాయిలో ఈనెల 16 నుంచి 21, అందులోనూ ఎంపికైన వారికి, రాష్ట్రస్థాయిలో ఈనెల 27 నుంచి వచ్చే నెల రెండు వరకు పోటీలు జరుగుతాయని అధికారులు వెల్లడించారు.



ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్

పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను సమస్య లు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ మండల కేంద్రంలోని ఇంటర్, డిగ్రీ విద్యా ర్థులకు తక్షణమ ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయా లని కోరారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం మున్సిపల్,జీపీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్, జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేసి కార్మికులందరికీ పర్మినెంట్ చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో అనేక రూపాలలో పోరాటాలు చేసిన ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు.అలాగే కార్మికులకు సబ్బులు నూనెలు చెప్పులు దుస్తుల కూలి డబ్బులు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



వ్యాపారాల నిర్వహణకు చర్యలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహదేవపూర్

టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మహదేవపూర్ మండలం, టస్సార్ కాల నీలో పట్టు వస్త్రాలు నేస్తున్న ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం స్టాల్‌ఏ ర్పాటు చేయాలని డిఆర్డిఓకు సూచించారు. హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్ర యించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కో ద్వారా విక్రయాలకు ఆవకాశం కల్పి స్తున్నట్లు తెలిపారు. పట్టు గుడ్ల నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఆసక్తిగా వీక్షించి అభినందించారు. అనంతరం ఇందిరా మహిళాశక్తి వీరలక్ష్మి స్వీట్స్ అండ్ హాట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇందిరా మహిళాశక్తి ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. కేంద్రంలో చే స్తున్న తిను బండారాలను పరిశీలించారు. వ్యాపా రం ఎలా ఉంది, బాగా నడుస్తుందా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహాదేవ పూర్ కూడలి వద్ద దసలి పట్టు గుళ్ల నిల్వ ప్రాంతాన్ని పరిశీలించి పట్టు గుళ్లను పరిశీలించారు. పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అ ధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు, డిఆర్డీఓ నరేష్, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాల తొలగింపు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలోని భూపాలపల్లి పరకాల జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సైడు డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు చేపట్టడంతో డ్రైనేజీల ద్వారా మురుగు నీరు బయటకు పోక రోడ్డుపై నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ అధికారులు కిరాణా షాప్ యజమానులకు 15 రోజుల కిందట నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ పట్టించుకోకపోవడంతో బుధవారం మండల పరిషత్ అధికారి వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది సాయంతో అక్రమ నిర్మాణాలు తొలగించి సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేయించి, మురుగునీరును, వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైడు డ్రైనేజీలపై ఎవరైనా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైడ్ డ్రైనేజీలపై ఎవరైనా అక్రమ కట్టడాలు చేపడితే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల రవీందర్‌గౌడ్



నవతెలంగాణ-చిట్యాల

ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ఉపాధ్యక్షుడిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల కేంద్రానికి చెందిన పెరుమండ్ల రవీందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య బుధవారం తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎన్ హెచ్ ఆర్‌సి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా భద్రయ్య హాజ రై నూతనంగా నియమితులైన వారికి నియామకపత్రాలు అందజేశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఎన్‌హెచ్‌ఆర్‌సి పనిచేస్తుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. బాధ్యతలు అప్పగిం చేందుకు కృషి చేసిన భద్రయ్య, రాష్ట్ర ఈసీ సభ్యులు కోటగిరి సతీష్ గౌడ్‌కు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి, ఈసీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



యువత స్వయం కృషితో ఎదగాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

యువత వివిధ రంగాల్లో రాణిస్తూ స్వయం కృషితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామానికి నూనేటి కుమార్ కరీంనగర్ జిల్లా, మాన కొండూర్ మండల కేంద్రంలో (హిమాద్రి ఫాస్ట్ ఫుడ్, బిర్యాని పెయింట్) హోటల్‌ను సతీష్‌గౌడ్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ప్రస్తుతం ఉద్యోగస్తుల కంటే వ్యాపారస్తులు అత్యున్నతస్థాయిలో ఎదుగు తున్నారన్నా రు. సొంత వ్యాపారాలతో యువత ఆర్థికంగా బలపడాలని యువతకు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకుని సోదరుడు యువజన కాం గ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు నూనేటి రమేష్, అంకుశాపూరు గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు, నానవేణి రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'అర్హులైన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి'



నవతెలంగాణ-చిట్యాల

అర్హులైన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు, ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం వెంటనే కల్పించాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లా డుతూ జిల్లా, మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగులు శారీరకంగా మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. అంగవైకల్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రయాణం చేస్తున్న అర్హులైన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. గతంలో వికలాంగులకు 50శాతం రాయితీ తో బస్సు ప్రయాణ సౌకర్యాం కల్పించారని పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం పూర్తిగా టిక్కెట్ లేకుండా ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాం వికలాంగులకు కల్పించాలన్నారు. ఆయనవెంట వికలాంగులు పుల్ల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

పాలసీదారులకు బీమా చెక్కులు అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బెగుళూరు గ్రామానికి చెందిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారు, మాజీ ఎంపీపీ ఆకుల సదానందం ఇటీవల అనా రోగ్యకారాలతో మరణించారు. అతని నామిని ఆకుల రాజేశ్వరికి రూ.లక్ష 72వేల చెక్కును ఏజీఎం అట్ల సురేష్ బుధవారం అందించారు. అలాగే మ హాదేవపూర్ గ్రామంలో తుంగల అంజలి గుండెపోటుతో మరణించగా ఆమె నామిని తుంగల మధుకర్‌కు రూ.లక్ష72వేల చెక్కును అంబటిపల్లి గ్రామా నికి చెందిన నారా రామచందర్ అనారోగ్య కారణాలతో మరణించగా అతని నామిని ప్రసునకు రూ.2లక్షల76వేల చెక్కును అందజేశారు. అలాగే అన్నారం గ్రామానికి చెందిన అనుసూరి వెంకన్న అనారోగ్య కారణాలతో మరణించగా అతని నామిని దేవేం ద్రకు రూ.లక్ష79వేల చెక్కును అందిం చడం జరిగింది. అదే గ్రామానికి చెందిన ఉడుత రాజయ్య అనారోగ్య కారణా లతో మరణించగా అతని నామిని రజితకు రూ.5 లక్షల చెక్కు అందజేశారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆర్థికం గా ఆదుకునే బీమా పాలసీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం వెంకట్రాజ్యం, ఏరియా మేనేజర్ రమేష్,డెవలప్మెంట్ ఆఫీసర్స్ కూరతోట కృష్ణమూర్తి, వీర మల్ల రాజబాబు, కొరకొప్పుల సదాశివం, సుభాష్ చంద్రబోస్ ,ముత్యాల రమే ష్, జట్ల శ్రావణ్, నేరెళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పీ నాయకుల ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరుపేదలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధనకు ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాలమేరకు బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. బీసీ నాయకులు భీమనాదుని సత్యనారాయణ,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కేతిరి రమేష్,అంగిడి ఓదెలు, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు లావుడ్య మధుకర్ నాయక్,ఎస్సీ, ఎస్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆశడపు రంగయ్య, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ కనకం మల్లయ్య,ఎమ్ జే ఎస్‌ఎ జిల్లా కన్వీనర్ బోయిని జగన్ హాజరై ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్‌కు పూలమాలవేసి ఆమరణ దీక్ష ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, చిట్యాల మండల నాయకులు పుల్ల అశోక్, కాటారం మండల అధ్యక్షులు కోరాల్ల శ్యామ్,ఘనపూర్ మండల కన్వీనర్ స్వామినాధన్, మొగుళ్ళపల్లి మండల నాయకులు దూడపాక శ్రీకృష్ణ, వివిధ మండల నాయకులు రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

డిపిఓ దేవరాజ్

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రభుత్వ నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ములుగు జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్ (డిపిఓ) దేవరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని మేడారంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుల వివరాలు పక్కగా నమోదు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఇందిరమ్మండ్ల మొబైల్ యాప్ సర్వేలో ఈ ఒక్కరు మిస్ కావద్దని సూచించారు. సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇంద్రమ్మ కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్జీ దారుణ వివరాలు సేకరిస్తున్న తీరును ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నూటికి నూరు శాతం సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మేడారంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మేడారం పంచాయితీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య కేంద్రాలను అధికారి తనిఖీ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని పశు వైద్య కేంద్రం, మొట్లపల్లి, వేములపల్లి సబ్ సెంటర్‌లను బుధవారం జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఏ కుమార్ స్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డిపార్ట్మెంట్ ఆక్టివిటీస్ ని మానిటరింగ్ చేశారు. ఈపివిఆర్ వ్యాక్సినేషన్, క్లాసికల్ స్వైన్ ఫీవర్ వ్యా క్సినేషన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేకుండా సెన్సెస్ కరెక్ట్ గా చేయాలని ఎన్యుమరేటర్స్‌కి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాకేష్, సిబ్బంది ఉన్నారు.

రైతులకు పశు సంపదతో మేలు



నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధికి, రైతు కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి పశు సంపద మేలు చేస్తుందని పశు వైద్యులు రాజబాబు అన్నారు. బుధవారం మహదేవ్‌పూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామం లో క రీంనగర్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వ ర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. అలాగే కృత్రిమ గర్భాధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించి నట్టల నివారణ మందులు తాగించారు. రైతులకు కృత్రిమ గర్భాధారణపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 5 ఆవులు, గేదెలు 27 మొత్తంగా 32 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులు, 41 దూడలకు నట్టల నివారణ మం దులు పంపిణీ చేశారు. 21 సాధారణ కేసులున్న వాటికి చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు రాజబాబు ,ముదాషిర్ , బానయ్య, కిషన్ రావు, నాగరాజు, పశుసంవర్ధక సిబ్బంది జాను లక్ష్మన్, రైతులు పాల్గొన్నారు.

ఎస్టీల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్టీల అభివృద్ధికి కృషి చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్ అన్నారు. ఏక్ సాత్ ఏక్ వాత్ ప్రజా రగ్ జోల్ యాత్రలో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లాలోని గిరిజనులంతా రాంబాబునాయక్‌కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా రగ్ జోల్ యాత్ర మహబూబాద్ ఖమ్మం, వరంగల్, ములుగు బుధవారం నాటికి 11వ రోజు భూపాలపల్లికి చేరుకుందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఎదగాలనే లక్ష్యంతో ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఉద్యోగాల ఊసే లేదని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లంబాడి ప్రజల అభివృద్ధికి మంత్రిని కేటాయించాలని, సేవాలాల్ సేన 27 డిమాండ్లతో యాత్ర చేస్తుందని అన్నారు. వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శారదాబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాలు నాయక్, రామస్వామి నాయక్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు నరేష్ నాయక్, సేవాలాల్ సేన నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
గురువారం డిసెంబర్ 19, 2024

ప్రభుత్వ నిరంకుశ పాలనకు అక్రమ అరెస్టులు నిదర్శనం : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు

రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులు వాళ్ళ హక్కుల సాధన కోసం బుధవారం హైదరాబాదులో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్న సివిల్ సప్లై కార్మికులను అక్రమంగా చేయడం సరికాదని, అది నిరంకుశ పాలనకు నిదర్శనమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, నాయకులు సద్దాంహుస్సేన్ అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందుకు గత ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అనేక వాగ్దానాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తుందని అన్నారు. కనీస వేతనం అమలు, పనిగంటల పెంపు, ఆరోగ్య భద్రత, కూలి రేట్ల పెంపు ఇతర బెనిఫిట్స్, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు తలపెట్టిన కార్యక్రమానికి ఒక రోజు ముందుగానే రాత్రి సివిల్ సప్లై కార్మికులతోపాటు హమాలీ కూలీ కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎవరు ఎక్కడ నిరసన వ్యక్తం చేయకుండా ముందస్తు అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన చేయడం సిగ్గు చేటన్నారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన కార్మికులను విడుదల చేయాలని కోరాఉ. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఇలాగే కొనసాగిస్తే ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. హమాలి కార్మికులు సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు సుమన్ రాంబాబు రవి నరేష్ బిక్షపతి కుమార్ చక్రపాణి రాజు రాంబాబు తదితరులు 20 మంది ఉన్నారు.



మంత్రి దుద్దిళ్లను తప్పుబడితే

సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన పుట్ట మధుకర్ పలిమెల, పంకెన రైతులు తరాలుగా దున్నుకుంటున్న భూములను ధరణిలో వివాదాస్పద భూములుగా చూపించ కుండా తన అనుచరులతో కొనిపించాడని, ఇందులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఇరికించే ప్రయత్నం చేస్తే మాత్రం స హించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విమర్శిం చారు. మహాదేవపూర్ మండలంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

బినామీ భూస్వాములకు ధరణి పాసుబుక్కులను ఇప్పించి ఆదిలాబాద్ జిల్లా వారితో కొనిపించి తన ఇంట్లో దక్కన్ సిమెంట్ కంపెనీ వారికి 102 ఎకరాలు పుట్ట మధుకర్ అప్పచెప్పాడని పేర్కొన్నారు. రైతుల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ఈ భూములపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మరుసటి రోజే పలిమెల, పంకెన రైతులపై ముసలి కన్నీరు కారుస్తూ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటా తీసుకుని రైతుల భూములను అమ్ముకున్నారని పుట్ట మధు ఆరోపించడం తగదన్నారు. తరాలుగా సాగు చేసు కుంటున్న భూములకు పట్టాలిప్పించమని పుట్ట మధును వేడు కుంటే కలెక్టర్ వినడం లేదని, భూస్వాములకు పట్టాలింపించింది పుట్ట మధు కాదా అని ప్రశ్నించారు. ఒక్కసారి ఎమ్మెల్యే కాగానే కోట్ల రూపాయలు దోచుకున్నందుననే ప్రజలు పుట్ట మధును తిర స్కరించారని, శ్రీపాదరావు మూడుసార్లు శ్రీధర్ బాబు 5 సార్లు ఎమ్మెల్యే గెలిచారంటే ప్రజల పట్ల వారికి ఉన్న తిరుగులేని నమ్మక మేనన్నారు. శ్రీధర్ బాబును దూషించడమే పనిగా పెట్టుకున్న పుట్ట మధు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చ రించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుకోట రాజబాబు,ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ,మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్,మాజీ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ వామన్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, కోట సమ్మయ్య, మైనారిటీ నాయకులు అశ్రర్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే వెరీ స్లో ?

సర్వర్ మొరాయింపుతో ఇబ్బందులు

ఆందోళనలో లబ్ధిదారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇటీవల నిర్వహించిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 8,936 దరఖాస్తులు ప్రజలు ఇచ్చారు. ఈ నెల 11 నుంచి 31 వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఉదయం 7 గంటలకే చేరుకొని సర్వే కార్యక్రమం చేపడుతున్నారు. ఇప్పటివరకు సేకరించిన వివరాలు ప్రత్యేక యాప్లో ఎప్పటికప్పుడు పొందుపరుస్తున్నాను. సర్వే యాప్ మొరాయించడంతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మందకొడిగా కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం తీసుకొచ్చిన ప్రత్యేక యాప్ సర్వర్ ప్రాబ్లమ్‌తో ఓపెన్ కాక సర్వే నిలుస్తోంది. దీంతో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 11 నుంచి ప్రారంభమైన సర్వేలో భాగంగా ఇప్పటి వరకు అన్ని గ్రామాల్లో అధికారులు 320 ఇళ్ల సర్వేలు నిర్వహించి దరఖాస్తులు పరిశీలించారు.పరిశీలించిన దరఖాస్తులను ప్రత్యేక యాప్లో నమోదు చేస్తున్నారు. సర్వర్ ఇలాగే ఉంటే తుడిగడువులోగా సర్వే పూర్తి చేయడం కష్టమేనని అధికారులు చెబుతున్నారు.



హమాలీల ముందస్తు అరెస్టులు

కాంగ్రెస్ ప్రభుత్వ పిరికి చర్య

నవతెలంగాణ-చిట్యాల

సివిల్ సప్లై హమాలీ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం హైదరా బాదులోని సివిల్ సప్లై కార్యాలయ ముట్ట డికి వెళ్లకుండా మండల కేంద్రంలోని హ మాలీ కార్మికులను అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ పరికి చర్య అని హమాలీ సంఘం నాయకులు అన్నారు. హమాలీ కార్మికుల అరెస్టును నిరసిస్తూ హమాలీ కార్మికుల అధ్యక్షుడు సురేష్ మా ట్లాడుతూ హమాలి కార్మికులను నేరస్తుల వలె ఇండ్ల వద్దకు వచ్చి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి నిర్బంధించడం దుర్మార్గమన్నారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని చెప్పారు. హమాలీ కార్మిక న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుండా అక్రమ అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచి ఇతర సమ స్యలను పరిష్కారం చేయాలని, కానీ, ఈ సంవత్సరమే దాదాపు 9 నెలల తర్వాత చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కమిషనర్ అంగీకరించారన్నారు. ప్రతిసారి రేట్లు పెంచి జనవరి నుండి బకాయి హమాలీ రేట్లు కూడా గత కొన్ని లుగా చెల్లి స్తున్నారన్నారు. ఈ సంవత్సరం అంగీకారం జరిపి రెండు నెలలు కావస్తున్నా నేటికీ బకా యి హమాలీ రేట్లను చెల్లించకుండా ఇతర సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన. చేస్తున్నదని మండిపడ్డారు. ఈ విషయంపై ఎన్నోసార్లు కమిషనర్ కి మెమోరాండం సమర్పించినా ఫలితం లేకుండా పోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు గుర్రపు నరసయ్య అరె పెల్లి సరిగుమ్ముల సురేష్ కటుకూరి శ్రీనివాస్, కట్కూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్ ఆపరేటర్ల అక్రమ అరెస్టులను ఖండించాలి

యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)

నవతెలంగాణ - ములుగు

సబ్ స్టేషన్ ఆపరేటర్ల అక్రమ అరెస్టులను అందరూ ఖండించాలని యు నైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) పిలుపునిచ్చింది. సబ్‌స్టేషన్ ఆపరేటర్లు గత ప్రభుత్వం పర్మినెంట్ చేసి స్టాండింగ్ ఆర్డర్స్ ఇచ్చి రద్దు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మా సమస్యను పరిష్కరిం చి తిరిగి పర్మినెంట్ చేస్తుందని ఆశతో బుధవారం చలో హైదరాబాద్ ఇంది రాపార్క్ ధర్నా కు వెళ్తున్న ఎలక్ట్రిసిటీ ఆపరేటర్లను మంగపేట, ములుగు, వెంక టాపూర్, తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లా యీస్ యూనియన్ జిల్లా నాయకుడు జయరాజు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్స్ ను గత ప్రభుత్వం పర్మినెంట్ చేసి ఆర్డర్స్ కూడా ఇచ్చిందన్నారు. కానీ ఆర్టిజన్స్ పేరుతో తీవ్రంగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ సమస్యలను తీరుస్తుందని గెలిపిస్తే సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిరసనగా ఇందిరాపార్క్ వద్ద శాంతియుత ధర్నాకు విద్యుత్ సిటీ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ పిలుపుమేరకు వెళ్తున్న వారిని అరెస్ట్ చేయడం ప్రభు త్వానికి తగదని అన్నారు. ప్రభుత్వం సబ్ స్టేషన్ ఆపరేటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో సుధాకర్ ,రాజు, రఘుపతి, సురేష్ ,మధు, పవన్, రమేష్, సాయిబాబు, గోవర్ధన్, సతీష్, విజయ్, శ్రీధర్ ,అశోక్, తిరుపతి ,రాజు ఉన్నారు. మొత్తం తొమ్మిది పోలిస్ స్టేషన్ల పరిధిలో సుమారు 30 మందిని అరెస్ట్ చేశారు.



ప్రధానోపాధ్యాయుడు సతీష్ ఔదార్యం
దుప్పట్లు, క్రీడా సామాగ్రి అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర:

అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో ఓ ప్రధానోపాధ్యాయుడు చలించిపోయారు. వృద్ధులు ఇబ్బందులు పడడం చూసి వెంటనే 20 మంది వృద్ధులకు దుప్పట్లు, విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసే ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని రామచంద్రు తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆర్థిక సహాయంతో, ఎంఈవో బుధారపు శ్రీనివాస్, చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం అర్రోజు విజయ్ కుమార్ చేతుల మీదుగా వద్దులకు దుప్పట్లు, విద్యార్థులకు క్రీడా సామాగ్రిని బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు శోభారాణి, పంచాయతీ కార్యదర్శి తహేరా, కారోబార్ సుమన్, అంగన్‌వాడీ టీచర్ మమత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టు భాస్కర్‌కు పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:



జర్నలిస్టు యాసారపు భాస్కర్‌ను బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం పరామర్శించారు. చిన్నవంగరలో ఆయన తల్లి యాసారపు లక్ష్మి (58) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్‌లు మృతురాలి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్‌పాల్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి
నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి
వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం బొమ్మకల్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక చింతన ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్‌ఛార్జ్ విజయ్‌పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూనాయక్, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, జనగామ జిల్లా యూత్ అధ్యక్షుడు క్రాంతికుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాంనాయక్, మాజీ ఎంపీపీ బానోత్ వెంకన్ననాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుడకంటి యాకయ్య, జాటోతు వెంకన్న, రాంబాబు, రాంచరణ్ ముఖ్యనాయకులు, అయ్యప్ప స్వాముల, భక్తులు పాల్గొన్నారు.

నైనాల ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిని కేటాయించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల ఎంపీ యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు డిప్యూటేషన్ పై వెళ్ళాడని అతని స్థానంలో మరొక ఉపాధ్యాయుడిని కేటాయించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ రామరాజు రాధిక విద్యాశాఖ మండల జిల్లా అధికారిని కోరినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ప్లే కార్డును పట్టుకొని ఉపాధ్యాయుని కేటాయించాలని నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు చిర్ర రమ, వర్ధోలు రేణుక, నంగునూరి మంజుల, తోట సారమ్మ తోట పర్వతాలు, వర్ధోలు వెంకటలక్ష్మి, పెరుమాండ్ల విజయ, మయ్య సువర్ణ, ఎండీ.గౌసియా తదితరులు పాల్గొన్నారు.ఎంఈఓ రాందాస్ ను వివరణ కోరగా ఎంపీయూపీఎస్ నైనాల ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుడు విషయమై జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే ఈసమస్య పరిష్కారం అవుతుందని ఎంఈఓ రాందాస్ తెలిపాడు.

సైబర్ నేరగాళ్ళు ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండండి
గూడూరు సీఐ బాబురావు

నవతెలంగాణ-గూడూరు

ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ బాబురావు అన్నారు. సర్కిల్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలో ఈమధ్యకాలంలో సైబర్ నేరగాళ్ళు కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అందరు సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఈనెల 17 నుండి 27 వరకు కోచింగ్ క్యాంపు ప్రారంభం
మండల విద్యాశాఖ అధికారి రాందాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు పాఠశాలలో ఈనెల 17 నుండి 27 వరకు జూనియర్ బాల బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్ ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాందాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న మండలంలోని ఆలేరు గ్రామంలో స్థానిక ఉన్నత పాఠశాల యందు మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్ ప్రారంభం కానుందని ఉన్నారు. ఈ కోచింగ్ క్యాంపు యందు మహబూబాబాద్ జిల్లా నలుమూలల నుండి 16 బాలురు, 16 బాలికలు పాల్గొన్నారని, ఈ మహిళల శిక్షణ శిబిరం డిసెంబర్ 22 వరకు జరుగుతుందని, పురుషుల శిక్షణ శిబిరం డిసెంబర్ 27 వరకు జరుగుతుందని క్యాంపు కన్వీనర్ బీసు యాకన్న తెలిపారు .క్యాంప్ అనంతరం బాలికల జట్టు హైదరాబాద్‌లో ఈనెల 22న జరిగే రాష్ట్ర కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. క్యాంపు ప్రారంభోత్సవంలో నెల్లికుదురు మండల విద్యాశాఖ అధికారి రామదాసు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సంద వీరన్న ఉపాధ్యక్షులు గంధసిరి శ్రీనివాస్, తోట ఏకాంబరం, .జాయింట్ సెక్రెటరీ గుమ్మల సురేందర్, స్థానిక పీఈటీ మహమ్మద్ ఇమామ్, టీచర్ నవీన్ గ్రామస్తులు సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యానికి కార్యక్రమాలు దోహదపడతాయి
మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి కార్యక్రమాలు దోహదపడతాయని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ పాఠశాలలో బుధవారం మ్యాథ్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు అనేక గణిత నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, రిటైర్డ్ గవర్నమెంట్ లెక్చరర్ అడ్లూరి నరసింహమూర్తి, ఎంఈఓ బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, గణిత ఉపాధ్యాయులు అనిల్ కుమార్‌రెడ్డి, లింగమూర్తి, జావేద్, షహనాజ్ బేగం, సీహెచ్.కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డోర్నకల్.. అభివృద్ధికి నిధులు కేటాయించాలి..
సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

నవతెలంగాణ- మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ కోరారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్, మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రామసహాయం సురేందర్ రెడ్డిలు కలిసి నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈసందర్భంగా వారు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఏమీ జరగ లేదన్నారు..ప్రజల సౌకర్యార్థం కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టడంతోనే సమస్యలు తొలగిపోతాయని కోరారు. ఈఅంశాలపై



సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టుగా తెలిపారు.

సమయపాలన పాటించని మండల పరిషత్ ఉద్యోగులు
ఖాళీ కుర్చీకి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమయపాలన పాటించకుండా అధికారులు ఎంపీడీవో, ఏపీవో కార్యాలయ సిబ్బంది ఎవరు కూడా ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 12గంటల వరకు కూడా కార్యాలయానికి రాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలంలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన జాటోత్ సురేష్ అనే వ్యక్తి బుధవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి ఎవరు లేకపోవడంతో ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించకుండా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ అధికారులను కలవడానికి వస్తే ఎవరు కూడా సమయానికి ఉండడం లేదని, ఫోన్ చేస్తే ఈ గ్రామంలో, ఆ గ్రామంలో ఉన్నానని దాటవేస్తూ ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపించారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా ఇరుముడి..
అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం.

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలోని రామాలయంలో ఘనంగా బుధవారం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమానికి ఖమ్మం అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు, హరిప్రసాద్ గురు స్వామి హాజరై ఇరుముడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గదా స్వామి, గుగులోత్ ప్రకాష్ నాయక్, గురు స్వామి కృష్ణ లు మాట్లాడారు. అనంతరం దాతల సహకారంతో అయ్యప్ప స్వాములకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఇరుముడి కార్యక్రమంలో స్వాములు, భక్తులు, గ్రామస్తులు, తతదిరులు పాల్గొన్నారు.

బొల్లం కొమురయ్యకు నివాళి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లం ఐలయ్య వారి తండ్రి బోల్లం కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కోనాపూర్‌లో కొమురయ్య భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, చల్లా నారాయణరెడ్డి రాష్ట్ర నాయకులు, కందిమల్ల మధుసూదన్ రెడ్డి మాజీ జడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు గ్రామ కమిటీ కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు.

రూ.48 వేలు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రంలోని సీహెచ్ హాస్పిటల్ లో ఆరోగ్య మిత్రగా పనిచేస్తున్న ఎస్‌కే షకీరా బేగం కిడ్నీకి సంబంధించిన సమస్యతో బాధపడుతుండగా బాధితురాలికి ఆరోగ్య మిత్రులు సహకారంతో రాజీవ్ ఆరోగ్యమిత్రల యూనియన్ నుండి తమ వంతుగా రూ. 48వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా టీంలీడర్ కందికట్ల సంతోష్, జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్, కార్యదర్శి భీమిశెట్టి శ్రీనివాస్, నాయకులు ఎస్‌కే.యాకూబ్, సీహెచ్.రాము, విజయ్, భూక్య శ్రీనివాస్, రాంబాబు, బాలాజీ, రాధిక, శాంతకుమారి తదితరులు ఉన్నారు.

కార్యకర్తలే పార్టీకి.. పట్టుకొమ్మలు
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర:

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పడమటి తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ జిర్యానాయక్ (76) వృద్ధాప్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడి భౌతికకాయాన్ని ఎర్రబెల్లి సందర్శించి, నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మాజీ సర్పంచ్ ధరావత్ రాజేందర్ నాయక్, శంకర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నవతెలంగాణ- మరిపెడ



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ ఉపాధ్యాయులు సీతారాంపురం హెచ్ఎం ఎం.రామచంద్ర అన్నారు. బుధవారం మరిపెడ మండలం తాళ్ళాకలు, రేఖ్యతండా తదితర తండాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం లక్షలు ఖర్చుపెట్టి అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు చెందిన పిల్లలు ఎవరు కూడా మధ్యలో పాఠశాలకు వెళ్లకుండా బంద్ కాకుండా ఉండాలని వారు విద్యార్థులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య మంచి భోజనం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో కంటే నేడు పుస్తకాలు, మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఎం.రామచంద్రు, సునీల్, జేబీఎన్, మురళీకృష్ణ, సిహెచ్ ప్రభాకర్, మంగు నాయక్, హరి, సోమ్లు, జహీరుద్దీన్, పవన్‌తోపాటు పలు గ్రామాల చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం
వైద్యాధికారి జ్వలిత

నవతెలంగాణ-పెద్దవంగర:

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని తొర్రూరు వైద్యాధికారి జ్వలిత, ఎంఈవో బుధారపు శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాత డాక్టర్ మిరాజ్‌తో కలిసి అల్పాహారం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల కోసం ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు ప్రియాంక, మానస, నందనాదేవి, లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఏదునూరి రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి
రిలే దీక్షకు సీపీఐ(ఎం) కేవీపీఎస్,గిరిజన సంఘంమద్దతు



నవతెలంగాణ -కురవి :

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, మాలోత్ కిషన్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు బేతమళ్ళ సహదేవ్ రుణమాఫీ కానీ రైతులందరికి చేయాలని కోరుతూ కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామీ సెంటర్ లో "రైతు కన్నీటి రిలే నిరాహార దీక్ష 4వ రోజుకు చేరింది. బుధవారం దీక్షకు సీపీఐ(ఎం),కేవీపీఎస్ గిరిజన సంఘం, ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర మాజీ నాయకులు ఎస్‌డీ ఖాజా, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.సుధాకర్, మండల ఉపాధ్యక్షులు కట్ల కృష్ణయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు చెపూరి గణేష్, అర్వూరి శ్రీను, పాల్వాయి యాదగిరి, షేక్ యాకూబ్, రైతులు బేతమళ్ళ సహదేవ్, సీహెచ్.ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, కె.సైదులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గార్ల:

ఎంపీ పోరిక బలరాం నాయక్ చొరవతో మంజూరైన రూ.50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధనియాకుల.రామారావు చేతుల మీదుగా బుధవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మండలానికి చెందిన కరుణకు రూ.13500, వనజకు రూ.22500,షేక్.రహీమ్‌కు రూ.15వేలు చెక్కులను పంపిణీ చేశారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రియాజ్ పాషా

నవతెలంగాణ-గార్ల:



మండల నూతన ఎస్సైగా ఎస్‌కే.రియాజ్‌పాషా బుధవారం భాద్యతలు నిర్వహించారు. ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన ఎస్సై జీనత్ కుమార్ జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంకు బదిలీ చేశారు. అయన స్థానంలో స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వహించిన రియాజ్ పాషా భాద్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి..
సమ్మెలో పాల్గొన్న మరిపెడ ఉద్యోగులు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని గత 13 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉద్యోగులు మండిపడ్డారు. బుధవారం మహబూబాబాద్‌లో జరుగుతున్న సమ్మెలో మరిపెడ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, టీచర్లు జ్యోతి, శ్రీనివాస్, హరినాథ బాబు, తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని ఈశ్వర గూడెం గ్రామానికి చెందిన ఎంసీపీఐ కురు వృద్ధుడు శ్రీకుంజ చిన్న ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. 1970 సంవత్సరంలో వెలుబెల్లి గ్రామపంచాయతీ నుంచి గ్రామపంచాయతీగా ఏర్పడిన బత్తులపల్లికి ఎంసీపీఐ రెండవ సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించి నిరంతరం పేదల కోసం, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. ఆయన మరణ వార్త విని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసం కాంతమ్మ, స్వామి, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

నయా మోసాలకు తెరలేపారు
ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ-పెద్దవంగర:



సైబర్ కేటుగాళ్లు నయా మోసాలకు తెరలేపారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కాంతి కిరణ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎస్సై, ఏఎస్సై అని పేరు చెప్పి, తమ ఇంట్లో వారికి ఆరోగ్యం బాగోలేదని చెప్పి, డబ్బులు ఫోన్ పే చేయమని సైబర్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సాధారణంగా ఉన్నతాధికారి నుంచి గాని, ముఖ్యమైన నాయకుడి నుంచి గాని సందేశాలు వస్తే అధికారులు, సిబ్బంది, నాయకులు శిరసావహిస్తారు. దీనిని ఆసరాగా చేసుకుని, నేరగాళ్లు నయా మోసాలకు పాల్పడుతున్నారు. ఒకటికి రెండుసార్లు విచారించి, సదరు నాయకులు, అధికారులతో మాట్లాడిన తర్వాతే నగదు బదిలీ చేయాలన్నారు. సంబంధిత వ్యక్తికి ఫోన్ చేసి, నిర్ధారించుకున్న తరువాతే నగదు పంపాలి. ఒకవేళ తమ పేరుపై నకిలీ వాట్సాప్ సందేశాలు పంపితే వెంటనే స్టేటస్ ద్వారా అందరికీ తెలిసేలా అప్రమత్తం చేయాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

టీకాల ప్రాముఖ్యతను వివరించాలి
సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వడ్డబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం వెంకటేశ్వర బజార్ సబ్ సెంటర్ కృష్ణ కాలనీ యూపీఎస్సీ మహబూబాబాద్ నందు నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ పరిశీలించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.నితిన్, ఎఎన్ఎంలు బబిత, లలిత, ఆశాలు జ్యోతి, పుష్పలు పాల్గొన్నారు.

చెకుముకి రాష్ట్రస్థాయి పోటీలలో మానుకోట విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థి బృందాలు ప్రభంజనం సృష్టించాయని జేవీవీ జిల్లా అధ్యక్షులు సాహితి శ్రీనివాస్ తెలిపారు ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో మన జిల్లాలోని పెద్ద వంగర మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్యాల విద్యార్థి బృందం ఏకంగా మొదటి స్థానంలో నిలిచి, మహబూబాబాద్ జిల్లాకే వన్నె తెచ్చారన్నారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో ఎంజేపీ, టీబీసీ, డబ్ల్యూఆర్ఎస్ బాలుర విద్యార్థుల బృందం, దంతాలపల్లి 5వ స్థానంలో నిలిచారన్నారు. గత మూడు రోజులుగా, అంటే ఈ నెల 14, 15, 16 తేదీలలో, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంకేతిక విద్యా కళాశాల కేంద్రంగా ఈ పోటీలు విజయవంతంగా ముగిశాయన్నారు. 33 జిల్లాల విద్యార్థులతో పోటీపడి మన జిల్లా వారు విజేతలుగా నిలవడం పట్ల జిల్లా జేవీవీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూరాథోడ్, డాక్టర్ అనిల్ గుప్తా, డాక్టర్ కాలేరు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ప్రతాపని మంగపతిరావు, మైస నాగయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాహితి శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్, రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ, లింగంపల్లి దయానంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు, తడకమల్ల బ్రహ్మం, ఎర్రంరెడ్డి ఉమాదేవి, మండల, జిల్లా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారథిరెడ్డిలు అన్నారు. బుధవారం కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామంలో సీపీఐ మండల విస్తృతస్థాయి సమావేశం కాసు సాయి చరణ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వలన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, జిల్లా కార్యక సభ్యుడు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, కముటం ఉపేందర్, గుండెల కొమరయ్య, గుండు సోమయ్య ,అందె గురువయ్య. మంద శ్రీను. మడత నారాయణ, పూజారి రవి, సట్ల విజేందర్, చొప్పరి వెంకటయ్య, ఎస్‌కే ఇమామ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో అలంకరించిన వివేకావర్ధిని విద్యార్థులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషాధారణలతో చేసిన నృత్యాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూచిపూడి, భరతనాట్యం లాంటి నృత్యాలతో పాటు సినీ, జానపద నృత్యాలు వేయడం జరిగింది. విద్యార్థులచే చేసిన చిన్నచిన్న లఘు నాటికలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కళా ప్రదర్శనలపై అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 600 మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం
కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఉడుగుల సోమయ్య (65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కొసిరబోయిన కుమారస్వామి, ఉడుగుల రమేష్, ఉడుగుల సురేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

అజంజాహి కార్మికుల భవనాన్ని కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-వరంగల్



అజంజాహి మిల్లు కార్మికులు ఎంతో శ్రమకోర్చి తమ కష్టార్జితంతో కొనుగోలు చేసి భవనం నిర్మించి కాపాడుకున్న స్థలాన్ని కాజేయడానికి భవనాన్ని కూల్చివేసి తప్పుడు పత్రాలతో కబ్జాకు పాల్ప డుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అజాంజాహి మిల్లు కార్మికులకు న్యాయం చేయాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల స్థలాన్ని రక్షించాలని, తప్పుడు పత్రాలతో అక్రమించు కోవాలని భవనాన్ని కూల్చివేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ స్థానిక వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్ష ఉద్యోగులకు ఎమ్మార్పీఎస్ మద్దతు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమగ్ర శిక్ష అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెకు ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ బుధవారం మద్దతు తెలిపి దీక్షశిబిరంలో మాట్లాడారు. విద్యాభివద్ధికి సేవలందిస్తున్న, విద్యాశాఖలో వివిధ స్థాయిల్లో కీలకంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం భావ్యం కాదని, రేవంత్ రెడ్డి గారు స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేశ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కొంపల్లి అంబేద్కర్ మాదిగ, జిల్లా కార్యదర్శి అంతగళ్ల మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఆర్ఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ఈనెల 29న నిర్వహించనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర స్థాయి మూడవ మహాసభ లను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరయ్య పిలుపు ఇచ్చారు. బుధవారం మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రాష్ట్ర మహాసభ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి పద్మ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ ,మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు వీరయ్య, బాలయ్య, నర్సింహులు, నర్సయ్య, నాగరాజు, చెన్నూరి మల్లేశం, లింగరాజు, అజెయ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా బాలరాజు నియామకం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పద్మశాలి సంఘం నూతన సంయుక్త కార్యదర్శిగా గుర్రపు బాలరాజు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం హైదరాబాద్‌లోని హరి హర కళాభవన్లో రాజకుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇంత బాధ్యత నాపై నమ్మకాన్ని ఉంచి ఇచ్చినందుకు వల్లకాటి రాజకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాపేల్లి వెంకటేశ్వర్లు,, మచ్చ నరేందర్, గణపురం వెంకటేష్, మచ్చ నగేష్, వేముల మురళి, బేతి కష్ణమూర్తి, మంగళపల్లి కష్ణమూర్తి, వల్లాల శ్రీనివాస్,కుడికాల లక్ష్మణ్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా డీజీ పాఠశాలలో ఫ్రూట్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

శివనగర్‌లోని ఏకశిలా డిజి స్కూల్ లో బుధవారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఏయె పండ్లు ఎలా ఉపయోగపడతాయో, ఏయే కాలాలలో వస్తాయో వాటి వలన ఆరోగ్యంగా, మానసికంగా ఎటువంటి లాభాలు కలుగుతాయో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పిల్లలు అనేక రకాల పండ్లు వాటి ఆకారంలోని చిత్రాలు, వేషధారణలు ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫ్రూట్స్‌డే ను నిర్వహిస్తూ వాటి పట్ల అవగాహన కల్పించడం వల్ల పిల్లలకు వివిధ రకాల పండ్లు వాటి వల్ల ఉపయోగాలు తెలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించడం అభినందనీయం..

ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-వరంగల్

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార అందించడం అభినందనీయమని వరంగల్ జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. జాతీయ క్షయనివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా క్షయనివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగులు



క్షయ వ్యాధిగ్రస్తుల కోసం కోసం పోషకారాన్ని సొంత నిధులతో సమకూర్చి క్షయ వ్యాధిగ్రస్తులకు అందజేశారని తెలిపారు. ఈకార్యక్రమాని డిప్యూటీ డీఎంహెచ్‌వో, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ మోహన్ సింగ్, టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, డెమో అనిల్ కుమార్, క్షయ వ్యాధి నివారణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకై వ్యాధి గ్రస్తులు మందులతో పాటు సరైన పోషాకాహారాన్ని కూడా తీసుకోవాలని, ఈపోషకా హారం రోగ నిరోధక శక్తిని పెంచడంలో టీబీ వల్ల బలహీనమైన శరీరానికి కూడా శక్తిని ఇస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా క్షయనివారణ అధికారి కార్యాలయ సిబ్బంది, ప్రభాకర్, రంజిత్, వేణుగోపాల్, నరేష్, మాధవి, సుభాషిని, సంకీర్తన, నరేష్, అశోక్‌లు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసమే మెస్ చార్జీలు పెంపు

మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల పాఠశాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మెనూ తో పాటు వంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం డీటీడీఓ సౌజన్యతో కలిసి హాస్టల్ తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాలు, భోజన వసతులను, విద్యార్థులకు కావలసిన వస్తువులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మహ్మాద్ సర్వర్, నాయకులు బొట్ల వెంకటేశ్వర్లు, వంగసాయికుమార్, మండ రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు మంగ్యానాయక్, తిరుపతి నాయక్, జంగ సాంబయ్య, వీరితోపాటు హాస్టల్ వార్డెన్ హరిసింగ్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్‌గౌడ్ నియామకం

నవతెలంగాణ-కొడకండ్ల

గౌడ జన హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్మెట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ లు బుధవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ మరియు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల నాయకులతో పాటు కొడకండ్ల మండల అధ్యక్షుడు సోమయ్య, మండల యువజన అధ్యక్షుడు కోల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.



పీడీపీఎస్ సమావేశానికి హాజరైన బొమ్మినేని

నవతెలంగాణ-కాశిబుగ్గ

నీతి అయోగ్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ప్రైస్ డెఫిసిట్ పేమెంట్ స్కీమ్ సమావేశానికి తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పీడీపీఎస్ గురించి మొదటి సారిగా నీతి అయోగ్ చైర్మన్ ప్రొఫెసర్ రమేష్ చంద అధ్యక్షతన నీతి అయోగ్ సభ్యులు వివిధ రాష్ట్రాల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసమావేశానికి టెక్స్టైల్ జాయింట్ సెక్రెటరీ పీఎల్ వర్మ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి తెలంగాణ కాటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మనిష్ మల్పాని, తదితరులు పాల్గొన్నారు.

వినోద్ మిశ్రా 26వ వర్ధంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీపీఐఎంఎల్ లేబరేషన్ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత కామ్రేడ్ వినోద్ మిశ్రా 26వ వర్ధంతిని బుధవారం కాశిబుగ్గలో లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి మాట్లాడుతూ మిశ్రా ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో లిబర్షన్ పార్టీ నాయకులు వట్టం మొగిలి, బింగి సంపత్, మాలతి, లలిత, రాజు, కనకలక్ష్మి, అనిత, ఇందు, సునీత, మానస, తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జటోతు శ్రీనివాస్‌నాయక్, గోపనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున తదితరులు బుధవారం మరణించిన నాంపల్లి దువ్వయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్‌నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కారింగుల రాము, వర్కాల కిరణ్, ఎండీ.మహబూబ్‌పాషా, బెల్లం కుమారస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు, ఆకుల సతీష్, గొల్లపెల్లి తిరుపతి, గొల్లపల్లి శ్రీధర్, గోరంట్ల సావిత్రి, నాంపల్లి అశోక్, భిక్షపతి, దేశాయ్ జన్ను నరసయ్య, సుధాకర్, గొల్లపల్లి యాదగిరి, సోమారం మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఆలీ, వెంకన్న, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన చెన్నూరి వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇతర నాయకులతో కలిసి 50 కిలోల బియ్యం ఆర్థిక సాయంగా అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు అత్తి కుమారస్వామి, కోదాటి సంపత్‌రావు, జుట్టుకొండ దేవేందర్, కన్నె రవీందర్, మద్యబోయిన రాజయ్య, కొంగ సమ్మయ్య, జుట్టుకొండ నాగయ్య, వడ్డె సమ్మయ్య, గుర్రాల సాంబయ్య, మచ్చర్ల సందీప్, చందసాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.